ప్రజాశక్తి

ఆదివారం 5 మే 2024 8 పేజీలు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

మీకు మేలు జరిగుంటే.. నన్ను ఆశీర్వదించండి..

- 58 నెలల్లో రూ.2.70 కోట్లు పంపిణీ చేశాను..
- నేను వస్తేనే పథకాలు లేదంటే పాతరేస్తారు..
- ముస్లిములకు మీ బిడ్డ అండగా ఉంటాడు..!
- ఎన్ఆర్‌సి, సిఎఎకి నేను వ్యతిరేకం..
- జగన్ రోడ్‌షో ప్లాప్..సభ విజయవంతం..

మాట్లాడుతున్న సిఎం జగన్ మోహన్ రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

మీకు మేలు జరిగుంటేనే మీ బిడ్డను ఆశీర్వదించాలని, తాను రూ.2.70 కోట్లు పేదలకు పంపిణీ చేశానని, అందుకే మళ్లీ ఆ పథకాలు రావాలంటే దీవించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం స్థానిక గాంధీబొమ్మ సెంటర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఇప్పటి వరకు దేశంలో ఏముఖ్యమంత్రి చేయని పని తాను చేశానన్నారు. 130 సార్లు బటన్ నొక్కి రూ.2.70 కోట్లు నేరుగా లబ్ధిదారులకు పంపిణీ చేశానన్నారు. ఎక్కడా అవినీతి జరగకుండా చూశా నన్నారు. ప్రతి గ్రామంలో ఈ ఐదేళ్లలో అభివృద్ధి జరిగింద న్నారు. మంచి పాఠశాల, ఉన్నతమైన విద్య, రైతు భరోసా కేంద్రాలు, సచివాలయాలు, ఏర్పాటుచేశా మన్నారు. 35 లక్షల మంది పేదలకు ఇంటి స్థలాలు, ఇళ్లు ఇచ్చామన్నారు. ఇలాంటి పథకాలు మళ్లీ అమలు కావాలంటే మీబిడ్డ సిఎం కావాల న్నారు. చంద్రబాబునాయుడు అమలు కాని హామీలిచ్చి మోసం చేయడానికి వస్తున్నారని, అప్రమత్తంగా ఉండాలన్నారు. చంద్రబాబు మోసపు మాటలు నమ్మితే ఇబ్బందులు పడుతారని పేర్కొ న్నారు. నెల్లూరుజిల్లా ఎప్పుడు వైసిపికి కంచుకోటని, మళ్లీ అన్ని స్థానాల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించా లని కోరారు. వైసిపి ప్రభుత్వం ముస్లిం సోదరు లకు మీబిడ్డ అండగా నిలిచారని, ప్రతి విషయం లో న్యాయం చేశానని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం నెల్లూరు నగరంలోని గాంధీబొమ్మ వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ముస్లిముల్లో నాలుగు శాతం రిజర్వేషన్లు తీసు కొచ్చామని, ఇవి ఉన్నత వర్గాలకు వర్తించడం లేదన్నారు. బిజెపి ప్రభుత్వం ఓ వైపు ముస్లిము లకు నాలుగు శాతం రిజర్వేషన్లు రద్దు చేస్తామని శపథం చేస్తుంటే ఆపార్టీలో చంద్రబాబు నాయు డు పొత్తు పెట్టుకొని ఊసరవెల్లి రాజకీయం చేస్తున్నారన్నారు. బాబు ముదిరిపోయిన తొండ అన్నారు. మరో వైపు మైనార్టీ ఓటు కోసం చంద్రబాబు దొంగ ప్రేమ నటిస్తున్నారన్నారు. ఎన్‌టిఎలో కొనసాగుతూ ముస్లిములకు ఏలా న్యాయం చేస్తారన్నారు. తాను ధైర్యంగా చెబుతు న్నానని, ఎన్ని ఇబ్బందులు వచ్చినా ముస్లిముల కు నాలుగు శాతం రిజర్వేషన్లు ఉండి తీరుతాయ న్నారు. ఇది జగన్ మాట అన్నారు. దీని కోసం ఎంత దూరమైన పోరాటం చేస్తానన్నారు. చంద్రబాబు ఈ మాట మోడీ సభలో చెప్పగల రా అని ప్రశ్నించారు. ఎన్‌డిఎ నుంచి బయటకు రాగలరా ? ఓ వైపు ఎన్‌డిఎలో కొనసాగుతూ ముస్లిములకు వ్యతిరేకమైనా వారితోనే ఉన్నార న్నారు. రాష్ట్ర ప్రజలు కొన్ని విషయాలు గుర్తించా లన్నారు. నాలుగు శాతం ముస్లిములకు ఇచ్చామో అవి మతం ప్రాతిపదికన ఇచ్చినవి కాదన్నారు. ముస్లిములలో కూడా ఉన్నత వర్గాలకు రిజర్వేషన్లు వర్తించడ లేదని, పఠాన్, సయ్యద్, వర్తించడం లేదన్నారు. కేవలం పేదరికం ప్రాతిపదికన రిజ ర్వేషన్లు ఇస్తున్నామన్నారు. రాజ్యాంగానికి లోపడి వెనుకబాటు ప్రాతిపదికన

2లో

వంద కుటుంబాలు టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-కలిగిరి

కలిగిరి మండలంలో వైసీపీకి మరో షాక్ తగిలింది. కలిగిరి మండలం, కావలి ముస్తాపురానికి చెందిన వైసిపి 100 కుటుంబాల వారు కలిగిరి మండల నాయకత్వంలో మండల కన్వీనర్ బి.వెంకట కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో చేరారు. ముస్తాపురం సర్పంచ్ పి.సుబ్బానాయుడు సారథ్యం లో ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ సమక్షంలో టిడిపిలో చేరారు. వారందరికీ కాకర్ల సురేష్ తెలుగుదేశం కండువాలు కప్పి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాసేవకులైన నెల్లూరు ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ కి మద్దతు ఇవ్వాలని తెలుగుదేశాన్ని గెలిపించాలని వైసీపీనివీడి తెలుగుదేశంల

కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న కాకర్ల సురేష్

చేరినట్లు తెలిపారు. నూతన శకానికి నాంది పలకాలని కొత్త ఒరవడి సృష్టించాలని అందుకు పూర్తి సహాయ సహకారాలు అందించాలని సుమారు 100 కుటుంబాలు టిడిపిలో చేరాయన్నారు. గత 40 సంవత్స రాలుగా పాలిస్తున్న వారి వల్ల ఇక్కడ ఒరిగింది ఏమీ లేదన్నారు. రాజకీయాల్లోకి రాకమునుపే ప్రజలకు విశేష సేవలు అందించి

2లో

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌కు పక్కా ఏర్పాట్లు

- జిల్లా ఎన్నికల అధికారి హరి నారాయణన్

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లాలో పోలింగ్ విధులకు హాజరయ్యే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వినియోగించుకునేందుకు అన్ని ఏర్పాట్లు పక్కాగా చేపట్టినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం నగరంలోని దర్గామిట్ట జిల్లా పరిషత్ హై స్కూల్‌లో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలిం చారు. గదుల కేటాయింపు, వెబ్ కాస్టింగ్ మొదలైన ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పి ఓ, ఏపీఓ, ఓపిఓలకు పోస్టల్ బ్యాలెట్ పై నిర్వహిస్తున్న శిక్షణను పరిశీలించారు. దర్గామిట్ట జెడ్పి హైస్కూల్లోని ఫెసిలిటేషన్ కేంద్రంలో జిల్లాలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఇతర జిల్లాలకు చెందిన ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓటును వినియోగించుకోనున్నారు. ఈనెల 5 నుంచి 7వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వినియోగించుకునేందుకు అవకాశం ఉందన్నారు. ఆయన వెంట పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారులు శ్రీనివాసులు, వెంకట్రావులున్నారు.

ప్రజాసమస్యల పరిష్కారమే 'సిపిఎం' లక్ష్యం

- సిపిఎం అభ్యర్థి మూలం రమేష్

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమాలు, పోరాటాలు చేస్తూ పరిష్కారమే లక్ష్యంగా భావిస్తూ, ప్రతి నిత్యమూ ప్రజలతో మమేకమై తిరిగే ఏకైక పార్టీ సిపిఎం అని, అటువంటి పార్టీ 40 ఏళ్ల అనంతరం నగర నియోజకవర్గం నుంచి అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తుందని, ప్రజలు ఆలోచన చేసి ఆదరించి గెలిపించాని ఇండియా బ్లాక్ నెల్లూరు నగర సిపిఎం అభ్యర్థి మూలం రమేష్ పేర్కొన్నారు. శనివారం ఆయన నెల్లూరు నగరంలోని రామూర్తినగర్ ప్రాంతంలో

ప్రచారం చేస్తున్న మూలం రమేష్

ఇంటింటి ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర కార్పొరేషన్ పరిధిలో 54 డివిజన్లలో అధికార పార్టీకి చెందిన కార్పొరేటర్లు, ప్రతిపక్ష పార్టీకి చెందిన కార్పొరేటర్లు ఉంటే కౌన్సిల్

2లో

టిప్పు సుల్తాన్ చరిత్రను ప్రతిఒక్కరూ తెసుకోవాలి

3 లో

చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లకు వైపిఆర్ వీడ్కోలు

3లో

కృష్ణపట్నం పోర్టుకు ప్రతిష్ఠాత్మకమైన అవార్డు

7లో

నేటి నుంచి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

- 7వ తేదీ వరకు ఓటింగ్ కు అవకాశం

ప్రజాశక్తి-నెల్లూరు

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికల విధుల్లో ఉండే ప్రభుత్వ ఉద్యోగులందరూ వారి నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసిన ఫెసిటిలేషన్ సెంటర్లలో పోస్టల్ బ్యాలెట్‌ల ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం. హరినారాయణన్ ఒక ప్రకటనలో తెలిపారు. పోస్టల్ బ్యాలెట్లు వినియోగించుకోవడానికి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఫెసిటిలేషన్ సెంటర్లను ఏర్పాటు చేసామన్నారు. ఈనెల 5నుంచి 7వతేదీ వరకు ఉదయం7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు సర్వీస్ ఓటర్లు ఈ సెంటర్లల్లో పోస్టల్ బ్యాలెట్‌ల ద్వారా అసెంబ్లీ, పార్లమెంటుకు తమ ఓటు హక్కు వినియోగించుకోవచ్చన్నారు. కందుకూరు నియోజకవర్గానికి సంబంధించి ఓ.వి రోడ్ లోని జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్లో , కావలి జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్లో , ఆత్మకూరులో

2లో

వైసిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు ఏడవ సచివాలయం 12వ వార్డు, కత్తి వాళ్ల ఇళ్ల దగ్గర 60 కుటుంబాలు పైగా శనివారం తెలుగుదేశం పార్టీ వీడి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ సతీమణి బుర్రా లక్ష్మీ సమక్షంలో తెలుగుదేశం పార్టీ వీడి వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మాట్లాడిన బుర్రా లక్ష్మి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మహిళా పక్షిపాతి అని ప్రతి సంక్షేమ

పార్టీలోకి ఆహ్వానిస్తున్న బొర్రా సతీమణి

పథకం మహిళల పేరుపై అందించారని మహిళా రక్షణకు ఆంధ్ర రాష్ట్రంలో అధిక ప్రాధాన్యత ఇచ్చారని అక్క చెల్లెమ్మలను ఆర్థిక భరోసా ఇచ్చి బలోపేతం

2లో

669 చీరలు స్వాధీనం

ప్రజాశక్తి-నెల్లూరు

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే క్రమంలో భాగంగా నగదు, మద్యం, ఇతర వస్తువులు అక్రమ రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకున్నామని ఎస్పి కె.ఆరీఫ్ హాఫీజ్ పేర్కొన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ జిల్లాలోకి ప్రవేశించే అన్ని మార్గాలలో చెక్ పోస్ట్‌లను ఏర్పాటు చేసి నిరంతరం వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు

కారులో చీరలున్న దశ్యం

నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో భాగంగా తగిన రశీదులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న నవాబ్ పేట పరిధిలో రూ. 2 లక్షల విలువ చేసే 669 చీరలను పోలీసులు స్వాధీనం

2లో

మొదటిపేజీ తరువాయి

వంద కుటుంబాలు టిడిపిలో చేరిక

ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కాకర్ల సురేష్ గెలుపునకు కృషి చేస్తామని తెలిపారు.వైసీపిని వీడి టిడిపిలో చేరిన వారిపి,సుబ్బానాయుడు, మాలేపాటి రమేష్, మాలే పాటి కొండయ్య నాయుడు, మద్దినేని వెంకటేశ్వర్లు, గాలి కృష్ణయ్య, అన్నం మాల్యాద్రి, అన్నం మల్లికార్జున, ఎం.శ్రీకాంత్, బి.శ్రీహరి, ఆర్.వెంకయ్య, సునీల్, పి.రమేష్, పి.సుబ్బానాయుడు, బర్రె వెంకటయ్య, సిహెచ్ చెన్నయ్య, సిహెచ్ కంచయ్య, బి.వెంకయ్య, కె.మాలకొండయ్య, బి.పాపయ్య, తదితరులు చేరారు.

మొదటిపేజీ తరువాయి

వైసిపిలో పలువురు చేరిక

చేశారని అందుకే అత్యధిక మహిళలు జగన్మోహన్ రెడ్డికి సపోర్ట్ చేస్తున్నారని తెలియజేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు దాసరి మాల్యాద్రి, సచివాలయం కన్వీనర్లు తన్నీరు రమేష్, దాసరి బాలాజీ, పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ, జెసిఎస్ కోఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్, వైసీపీ నేతలు గణేశం గంగిరెడ్డి, రేణమాల అయ్యన్న, చనమాల శ్రీధర్, షేక్ ఖాజా హుస్సేన్,శ్రీరామ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

669 చీరలు స్వాధీనం

చేసుకున్నారన్నారు. కలువాయి పరిధిలో-45, ఏఎస్ పేట-7, ఉదయగిరి-16, కావలి రూరల్-98, కందలేరు-10, సోమశిల-10 ఎఫ్ఎ వాష్ -800 లీటర్లు ,ఎస్ఈబి -141 మద్యం బాటిల్స్ లను సీజ్ చేసినట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్ళేటప్పుడు రూ.50వేలకు మించినగదు, ఎక్కువ నగలు తీసుకెళ్లొద్దని, ఒకవేళ అవసరాల రీత్యా తీసుకెళ్తే సంబంధిత ఆధారాలు, ధ్రువీకరణ పత్రాలను అధికారులకు చూపించా లన్నారు. ఎంతటి వారైనా సరే ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అందరూ తప్పనిసరిగా పాటించాలన్నారు. ఎక్కడైనా ఎన్నికల నియమావళిని అతిక్రమిస్తే సి-విజిల్ యాప్ ద్వారా (లేదా) టోల్ ఫ్రీ నంబర్ డయల్ 112 లేదా దగ్గరలోని సంబంధిత పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయొచ్చు.. అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

నేటి నుంచి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

పాలిటెక్నిక్ కాలేజీలో, కొవ్వూరులో పి.ఆర్.ఎన్ జెడ్పి బాలికల హైస్కూల్లో, ఉదయగిరిలో ప్రభుత్వ జూనియర్ కాలేజీలో , నెల్లూరు సిటీకి సంబంధించి డీ.కే . డబ్ల్యు కాలేజీలో , నెల్లూరు రూరల్ కు సంబంధించి వి.ఆర్. లా కాలేజీలో, సర్వేపల్లి కి సంబంధించి క్యూబా ఇంజినీరింగ్ కాలేజీలో ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేశామన్నారు. ఇతర జిల్లాల ఓటర్లకు సంబంధించి నెల్లూరు దర్గామిట్టలోని జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్లో ఫెసిలిటేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేశామన్నారు. సుమారు 20 వేల మందికి పైగా ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వినియోగించుకోనున్నట్లు కలెక్టర్ చెప్పారు.

ఒకరోజు క్యాజువల్ లీవ్ మంజూరు

ఎన్నికల విధులు కేటాయించబడిన ఉద్యోగులు వారికి కేటాయించిన ఫెసిలిటేషన్ సెంటర్లో పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు ఎలక్షన్ కమిషన్ ఒకరోజు క్యాజువల్ లీవ్ మంజూరు చేసినట్లు చెప్పారు. ఎన్నికల విధులకు హాజరయ్యే ఉద్యోగులందరూ పోస్టల్ బ్యాలెట్ ల ద్వారా పార్లమెంట్, అసెంబ్లీ స్థానాలకు సంబంధించి తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించు కోవాలన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారమే 'సిపిఎం' లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

సమావేశంలో ప్రజాసమస్యలను అజెండాలో పొందుపరిచి చర్చలు నిర్వహించి చిన దాఖలాలు లేవన్నారు. ఎప్పుడైనా వామపక్ష పార్టీల పక్షాన కౌన్సిల్‌హాల్ వద్ద ధర్నాలు చేపట్టిన సమయంలో, కమిషనర్‌ను కలిసి వినతిపత్రాలు అందజేసిన సమయంలో మాత్రమే కొన్ని సమస్యలకు పరిష్కారం లభించాయన్నారు. నగరంలో దోమల నివారణ కోసం కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ప్రజాసంఘాలను కలుపుకొని ఆందోళన చేయడంతోపాటు డ్రెయినేజీ కాలువల్లో ఆయిల్ బాల్స్ వేసింది సిపిఎం మాత్రమే అని గుర్తు చేశారు. నగరంలో ప్రభుత్వ ఆస్తులను కాపాడేందుకు సైతం సిపిఎం కృషి చేసిందన్నారు.అందుకు ఉదాహరణ ప్రభుత్వ ఆస్తులను కార్పొరేషన్ వారు ప్రయివేట్ వ్యక్తుల పేరుతో రిజిస్ట్రేషన్ చేసేందుకు ప్రయత్నించిన సమయంలో దానిని అడ్డుకొని న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతోపాటు, ఉద్యమాలు, పోరాటాలు చేసి అడ్డుకున్నామన్నారు. తాము చేసిన ఆందోళన కార్యక్రమం వల్లనే ప్రస్తుతం ఎస్‌పి బాలసుబ్రహ్మణ్యం పేరుతో పార్కును ఏర్పాటు చేసుకోగలిగామన్నారు. అంతే కాకుండా చిల్డ్రన్స్ పార్కుగా పిలుచుకుంటున్న ప్రాంతంలో గతంలో డంపింగ్ యార్డు ఉండేదన్నారు. దీనివల్ల స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ఆందోళనలు చేసి దొంతాలి ప్రాంతానికి ఆ యార్డును తరలించి చిల్డ్రన్స్ పార్కును ఏర్పాటు చేసుకోగలిగామన్నారు. గతంలో సిపిఎం కౌన్సిలర్లు చేసిన పోరాట ఫలితం గానే విజయమహల్ గేటు ప్రాంతంలో బాక్స్ టైప్ బ్రిడ్జిని సాధించుకున్నామన్నారు. టిడ్కో ఇళ్ల పంపిణీ కోసం పోరాటం చేసింది, జగనన్న ఇళ్ల స్థలాల కోసం సిపిఎం మాత్రమే ఆందోళన చేసిందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు, ఉద్యమాలు చేసేది ఒక్క సిపిఎం మాత్రమే అన్నారు. ఇక మైనార్టీలకు అండగా నిలిచే ఏకైక పార్టీ సిపిఎం మాత్రమే అన్నారు. ఎన్ఆర్‌సి, సిఎఎ చట్టాలు అమలు చేస్తామని కేంద్రం ప్రకటించిన సమయంలో మైనార్టీలకు అండగా నిలిచింది తమ పార్టీ మాత్రమే అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. దళితులు, గిరిజనుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటాలు చేస్తున్నామన్నారు. సిపిఎం అభ్యర్థిగా నగర నియోజకవర్గానికి పోటీ చేస్తున్న తన ఎన్నికల గుర్తు సుత్తికొడవలి నక్షత్రం అని , ఆ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించి చట్ట సభలకు పంపిస్తే మరిన్ని ప్రజా సమస్యలకు పరిష్కారం తీసుకొచ్చేందుకు తన వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మన్నూరు భాస్కరయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గోగుల శ్రీనివాసులు, స్థానిక నాయకులు కాయం శ్రీనివాసులు, నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, జిల్లా కమిటీ సభ్యులు గడ్డం అంకయ్య, ప్రజాశక్తి సిబ్బంది, , ప్రజా సంఘాల కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు.

49,50 డివిజన్లో సిపిఎం నెల్లూరు రూరల్ మండల కమిటీ బుచ్చి మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఆలూరు తిరుపాలు, అల్లాడి గోపాల్, గండవరపు శ్రీనివాసులు, శ్రీపతి వెంకయ్య, పోతంశెట్టి శ్రీనివాసులు, గండవరపు బుజ్జయ్య, నుకలపాటి మోహన్. ఎస్ .నాగరాజు, కాలేషా, బి.రఘురామయ్య సర్దార్, గండవరపు మల్లికార్జున, గండవరపు నాగరాజు, షేక్ బాబు ప్రసాదు బాబు పాల్గొన్నారు.

మీకు మేలు జరిగుంటే ..నన్ను ఆశీర్వదించండి

మొదటిపేజీ తరువాయి

ప్రాతిపదికన ఇచ్చిన రిజర్వేషన్లు అన్నారు. పేదల కోసం ఇచ్చిన రిజర్వేషన్లపై రాజకీయం చేయడం ఏమిటన్నారు. ప్రతి మైనార్టీ సోదరులు, సోదరికి తోడుగా ఉంటానన్నారు. ఎన్ఆర్‌సి, సిఎఎ కి తాను వ్యతిరేకమన్నారు. ఐదేళ్లలో ముస్లిముల కోసం ఉర్దూను రెండో అధికార భాషగా చేశానన్నారు. ఎంఎల్‌ఎలు, నలుగురు ఎంఎల్‌సిలతోపాటు డిప్యూటీ స్పీకర్, డిప్యూటీ శాసన మండలి స్పీకర్ ఇచ్చామన్నారు. సమావేశంలో నెల్లూరు ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి, సర్వేపల్లి అభ్యర్థి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, నెల్లూరు రూరల్, నగర అభ్యర్థులు ఆదాల ప్రభాకర్‌రెడ్డి, ఖలీల్ అహ్మద్, కోవూరు , ఆత్మకూరు, ఉదయగిరి అభ్యర్థులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, మేకపాటి విక్రమ్‌రెడ్డి, మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, పార్టీ అధ్యక్షులు పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

జగన్ రోడ్‌షో ప్లాప్..సభ సక్సెస్

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి శనివారం నిర్వహించిన రోడ్‌షో ప్లాప్ అయింది. మధ్యాహ్నం 3.30 గంటలకు వీఆర్‌సి నుంచి గాంధీబొమ్మ వరకు రోడ్‌షో, అనంతరం బహిరంగ సభ ఉంటుందని పార్టీ నేతలు ప్రచారం చేశారు. ముఖ్యమంత్రి జగన్ మధ్యాహ్నం 4.40 నిమిషాలకు వీఆర్‌సి మైదానంలో హెలికాప్టర్‌లో దిగారు. అప్పటే అక్కడ జనం ఉన్నప్పటికీ ఆశించిన స్థాయిలో రాలేదు. రోడ్‌షో చేయకుండా ఆయన కారులో వెళ్లిపోయారు. కేవలం 500 మీటర్లు దూరంలో రోడ్‌షో నిర్వహించకుండా వెళ్లిపోవడంతో నేతలు, కార్యకర్తలు అసహనం వ్యక్తం చేశారు. గాంధీబొమ్మ వద్ద జరిగిన సభలో తొలుత జనం భారీగానే హాజరయ్యారు. జగన్ మోహన్‌రెడ్డి ప్రసంగం మొదలు పెట్టిన తరువాత వెళ్లిపోయారు. సిఎం సుమారు 40 నిమిషాలు ప్రసంగించారు. కొందరు వైసిపి సీనియర్ నేతలకు జగన్ వాహనం ఎక్కడానికి అవకాశం లేకపోవడంతో కొందరు అలిగి వెళ్లిపోయారు. కేవలం అభ్యర్థులను మాత్రమే సిఎం వాహనం ఎక్కించారు.

అభ్యర్థులకు ఓటర్ల జాబితా పంపిణీ

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు , జిల్లా ఎన్నికల అధికారి సూచనల మేరకు 117-నెల్లూరు నగర అసెంబ్లీ నియోజకవర్గం - 25.04.2024 నాటికి సమీకృత ఓటర్ల జాబితాను రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల అభ్యర్థులకు అందజేశారు. స్థానిక కార్పొరేషన్ లోని కమాండ్ కంట్రోల్ విభాగంలో శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరై ఫైనల్ ఓటర్ల జాబితాను ఆర్.ఓ నుంచి అందుకున్నారు. ఇతర గుర్తింపు పొందని రాజకీయ పార్టీల, ఇండిపెండెంట్ల అభ్యర్థులు ఎన్నికల కమిషన్ వెబ్ సైట్ నుంచి లేదా తగు రుసుమును చలానా ద్వారా చెల్లించి జాబితాను రిటర్నింగ్ అధికారి కార్యాలయం నుంచి పొందగలరని తెలియజేశారు.

నమ్మకంతోనే టిడిపిలోకి వలసలు..

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

రాష్ట్రానికి టీడీపీతోనే మంచి జరుగుతుందని ప్రజలంతా నమ్ముతు న్నారనీ, అందుకు ప్రత్యక్ష నిదర్శనమే రోజురోజుకు టీడీపీలోకి కొనసాగుతున్న వలసలేనని మాజీ మంత్రి, నెల్లూరు సిటీ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. నెల్లూరు గోమతి నగర్ క్యాంప్ కార్యాలయంలో వివిధ డివిజన్ల నుంచి వివిధ కార్యకర్తలు నేతలు శనివారం ఆయన సమక్షంలో టిడిపిలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీలురాష్ట్ర సర్వతోముఖంగా అభివృద్ధి చెందాలంటే... అది విజనరీ ఉన్న నేత చంద్రబాబు వల్ల సాధ్యమవు తుందన్నారు. రాష్ట్రాన్ని జగన్ సర్వనాశనం చేశారని మండిపడ్డారు. వైసీపీ పాలనలో పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేయడమే గాక చెత్తపన్ను వేసి ఆయా ప్రాంతాలను మురికి కూపాలుగా మార్చిన ఘనత జగన్‌కే దక్కిందని ఎద్దేవాచేశారు. చెత్తపన్ను వేసిన ప్రభుత్వం గ్రామాల్లో, పట్టణాల్లో చెత్తను ఎత్తివేయక పోవడంతో ప్రజలు రోగాల బారినపడ్డారని ధ్వజ మెత్తారు. ఈ చెత్త ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రజలు వైసీపీని అధికారం నుంచి తొలగిస్తారన్నారు.టీడీపీ అధికారంలోకి రాగానే యువగళం పథకం ద్వారా 20లక్షల నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని నారాయణ మాటిచ్చారు. నిరుద్యోగులకు యువగళం నిధి కింద నెలకు రూ.3వేలు ఇవ్వను న్నట్లు తెలిపారు.

టిడిపిలో చేరిన మాజీ ఎంపిపి

ప్రజాశక్తి-మనుబోలు

మాజీ ఎంపిపి పట్టాభిరామిరెడ్డి ఆయన అనుచరులు వైసీపీని వీడి 150 కుటుంబాలతో టిడిపిలో చేరారు. వారికి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి రాజగోపాల్ రెడ్డి సాధారణంగా పార్టీ కండువాలు కప్పి ఆహ్వానం పలికారు మండల కేంద్రమైన మనుబోలు నుంచి 30 దారులతో ర్యాలీగా బయలుదేరి నెల్లూరులోని వేదయపాలెం సోమిరెడ్డి నివాసంలో టిడిపిలో చేరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గాలి రామకృష్ణారెడ్డి, పచ్చిపాల రామిరెడ్డి, అడపాల శివకుమార్ రెడ్డి, రాష్ట్ర రైతు ప్రధాన కార్యదర్శి రాయపాటి కిరణ్ కుమార్, మారం రెడ్డి రమణారెడ్డి, సాని వెంకటరమణయ్య, చింతల వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉలవపాడులో టిడిపి ప్రచారం

ప్రజాశక్తి ఉలవపాడు:

ఉలవపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని కొల్లూరు పాడు లలిత దళిత వాడలో, బీసీ కాలనీలో, తెలుగుదేశం, జనసేన ,బిజెపి ,ఉమ్మడి కందుకూరు నియోజకవర్గం అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరావు సతీమణి సౌజన్య శనివారం నాడు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి వేమి రెడ్డి ప్రభాకర్ రెడ్డి కందుకూరు నియోజకవర్గం అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరావు ను గెలిపించాలని కోరుతూ ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను ఆమె అభ్యర్థించారు.కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రాచగల్లు సుబ్బారావు, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

గీవిత్ రీసెర్చ్ ఏడవ సెమిస్టర్ పరీక్షల్లో 17 మంది విద్యార్థులు హాజరు

ప్రజాశక్తి-వెంకటాచల

డిగ్రీ విత్ రీసెర్చ్ ఏడవ సెమిస్టర్ పరీక్షల్లో 17 మంది విద్యార్థులు హాజరయ్యారని వర్సిటీ పరీక్షల నిర్వహణ అధికారి డాక్టర్ ఆర్ మధుమతి శనివారం ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు.ఉదయం జరిగిన డిగ్రీ ఐదవ, ఆరవ సెమిస్టర్ పరీక్షల్లో మొత్తం 113 మంది విద్యార్థులకుగాను 107 మంది హాజరయ్యారు. ఆరుగురు విద్యార్థులు గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం జరిగిన నాల్గవ సెమిస్టరు పరీక్షల్లో మొత్తం 843 మంది విద్యార్థులకు గాను 786 మంది హాజరయ్యారు. 57 మంది విద్యార్థులు గైర్హాజ య్యారు.

వేమిరెడ్డితో మాట్లాడుతున్న చంద్రబాబు

చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లకు విపిఆర్ వీడ్కోలు

ప్రజాశక్తి-నెల్లూరు: 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నగరంలో పర్యటించేందుకు విచ్చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌లకు నెల్లూరు పార్లమెంట్ ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మాజీ మంత్రి, నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ, టీడీపీ జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్, రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పలువురు ముఖ్య నేతలు ఘనంగా వీడ్కోలు పలికారు. నెల్లూరు పర్యటన విజయ వంతంగా ముగిసిన అనంతరం జిల్లా నేతలతో చంద్రబాబు శనివారం ఉదయం ప్రత్యే కంగా మాట్లాడారు. అనంతరం వారు నెల్లూరు నారాయణ మెడికల్ కళాశాల మైదానంలో హెలి ప్యాడ్‌కు చేరుకున్నారు. అక్కడి నుంచి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ స్పెషల్ హెలికాప్టర్‌లో పయన మయ్యారు. హెలిప్యాడ్ వద్ద చంద్రబాబు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో కొద్దిసేపు మాట్లాడారు. ఈ సందర్భంగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌తో సెల్ఫీలు, ఫొటోలు తీసుకునేందుకు అభిమానులు పోటీపడ్డారు.

ప్రచారం చేస్తున్న దృశ్యం

'బుర్రా' ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి -ఉలవపాడు: మండల కేంద్రమైన ఉలవపాడు లో శనివారం కందుకూరు నియోజకవర్గ వైసిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికీ తిరిగి పేద ప్రజలకు సంక్షేమ పథకాలు బడుగు బలహీన వర్గాలకు మేలు జరగాలంటే మళ్లీ జగన్ మోహన్ రెడ్డి సిఎం కావాలని దానికి అందరూ జరగబోయే ఎన్నికల్లో నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి విజయసాయిరెడ్డి ,బుర్రా మధుసూదన్ యాదవ్ కు ఓటు వేసి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు నన్నం పోతురాజు మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్ బాషా, వెలిచెర్ల ధన కోటి, చింతం రాజారాం రెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ,తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అన్నదానం

ప్రజాశక్తి-మనుబోలు: మండలంలోని చెర్లోపల్లి రైల్వే గేట్ సమీపాన వెలసి ఉన్న శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి దేవస్థానానికి నెల్లూరు చిన్న బజార్ సాయినాథ్ జ్యూవెలరీ యజమాని మక్కం రత్నం శ్రేష్టి గత 15 సంవత్సరాలగా ప్రతి నెలా శుక్ల పక్ష ఏకాదశికి బహుళపక్ష ఏకాదశికి నిరుపేదలకు అన్నదాన కార్యక్రమా న్ని మనుబోలు వెంకయ్య స్వామి దేవస్థానం వద్ద నిర్వహి స్తున్నారు. ఎంతోమంది పేదల ఆకలిని తీరుస్తున్నారు. అంతేకాక అనేక దైవికమైన కార్యక్రమాలలో తమవంతుగా అన్నదాన ంతో పాటు నగదును అందిస్తున్నారు.

మాదిగల హక్కుల కోసం నిరంతర కృషి

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

మాదిగల హక్కుల కోసం నిరంతరం కషి చేస్తామని నెల్లూరు టిడిపి పార్లమెంటు అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి కూటమి అభ్యర్థులకు సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ పూర్తి మద్దతు ప్రకటిస్తుందని ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు పందింటి సుబ్బయ్య మాదిగ ప్రకటించారు. నెల్లూరు నగరంలోని స్థానిక మహేశ్వరి పరమేశ్వరి కళ్యాణమండపం లో ఆయన ఆధ్వర్యంలో మాదిగల ఆత్మీయ సమావేశం శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు మాదిగలకు తగిన న్యాయం చేస్తామని ప్రకటించారని అందుకు అనుగుణంగా ఎమ్మెల్యే సీట్లు కూడా

మాట్లాడుతున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

కేటాయించారన్నారు. ఎస్సీ వర్గీకరణ పై కూడా హామీ ఇచ్చారన్నారు. ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి అభ్యర్థుల గెలుపు కోసం సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ నేతలు కషి చేస్తారని ప్రకటించారు.టిడిపి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తనకు మద్దతు పలికిన సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ నేతలకు ధన్యవాదాలు తెలియజేశారు. మాదిగల హక్కుల కోసం తమ వంతుగా నిరంతరం కషి చేస్తామని తెలిపారు. ఏ అవసరం వచ్చినా తాము ముందు ఉంటామన్నారు. రూరల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ తమకు మద్దతు తెలిపేందుకు పెద్ద ఎత్తున మాదిగల రావడం అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. నెల్లూరు రూరల్ లో తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ గౌరవ అధ్యక్షులు కాకి శ్రీనివాసులు, టిడిపి నేత మాతంగి కష్ణ, ప్రసాద్ రావు బిజెపి నేత బర్రె శ్రీనివాసులు, పలిగిరి చిన్నయ్య, సాల్మాన్, తదితరులు పాల్గొన్నారు

టిప్పు సుల్తాన్ చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి

ప్రజాశక్తి-నెల్లూరు

టిప్పు సుల్తాన్ 225 వర్ధంతిని పురస్కరించుకొని శనివారం నగరంలోని ప్రజాశక్తి బుక్ హౌస్‌లో టిప్పు సుల్తాన్ జీవిత చరిత్రకు ఆంగ్ల పుస్తకాన్ని ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సయ్యద్ నసీర్ అహ్మద్ తెలుగులో అనువదించిన టిప్పు సుల్తాన్ పుస్తకాన్ని ఆంగ్ల పాఠకులకు కూడా అందాలనే ఉద్దేశంతో పుస్తకాన్ని బీవీకె పూర్ణ నందమ్ అనువదించడం హర్షనీయమన్నారు. బ్రిటిష్ వారిని, ఈస్టిండియా కంపెనీ వారిని టిప్పు సుల్తాన్ తన



పుస్తకాన్ని ఆవిష్కఇస్తున్న దృశ్యం

సైనికులతో ఎన్నోసార్లు తన రాజ్యంని కాపాడుకునే ప్రయత్నం చేశారని అందులో భాగంగా రాకెట్లతో కూడా వారిని తరిమికొట్టిన మొట్టమొదటి యోధుడని తెలిపారు. కులమతాలకు అతీతంగా పాలన అందించిన టిప్పు సుల్తాన్ ప్రతి ఒక్కరికీ ఆదర్శం అన్నారు. కొంతమంది తన సైన్యంలో ఉన్న సిపాయిలు బ్రిటిష్ వారికి లొంగిపో వడంతో టిప్పు సుల్తాన్ మరణించడం బాధాకరమైన విషయమని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే టిప్పు సుల్తాన్ పాఠ్యాంశాలను తీసివేస్తుందని అది ఏ మాత్రమూ సరైన చర్య కాదన్నారు. రాబోవు తరాలకు టిప్పు సుల్తాన్ జీవితం ఆదర్శవంతంగా ఉండేవిధంగా విద్యార్థులకు అందించాలన్నారు. కార్యక్రమంలో ప్రజాశక్తి బుక్ హౌస్ మేనేజర్ కె అరుణ, ఆవాజ్ జిల్లా నాయకులు సయ్యద్ రహమతుల్లా, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు శ్రీ అంకమ్మ తల్లి ఆలయ నిర్మాణం శాసన సభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో పూర్తిచేసుకుని అలివేటి మండప నిర్మాణ పనులు శరవే గంగా జరుగు తున్నాయి. దా తలు విరాళాలు ఇచ్చి సహకరిస్తున్నారు. శనివారం కీర్తిశేషులు లంకినపల్లి విజయ జ్ఞాపకార్థం భర్త లంకెనపల్లి సుబ్బారావు కుమారుడు నాగబ్రహ్మం లు 25 116 రూపాయలు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు పిడికిటి వెంకటేశ్వర్లు సమక్షంలో అందజేశారు.సుతారం చంద్రశేఖర్ భార్య అర్చనలు కమిటీ సభ్యులు పిడికిరి వెంకటేశ్వర్లు 2116 రూపాయలు అందజేశారు.

Format C-1

DECLARATION ABOUT CRIMINAL CASES

As per the judgement dated 25th September, 2018 of Honourable Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and Address of Candidate : **MULAM RAMESH,** S/o **Lakshmaiah,**
H.No.28-9-707, Bheemathati Surendra Veedhi,
Venkateswarapuram, Nellore, Nellore District, A.P.

Name of the Political Party : **COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

Name of the Election : **ANDHRAPRADESH STATE LEGISLATIVE ASSEMBLY -2024(GENERAL)**

Name of the Constituency : **NELLORE URBAN**

I, **MULAM RAMESH,** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents.

(A) Pending Criminal Cases

Sl. No.	Cr. No.	Sec. of Law	Police Station	Stage of the Case
1.	287/21	Sec.127, 342, 352, 323 r/w 34 IPC	Chinna Bazaar	Case is PT vide CC No.3553/23 in II AJMFC, Nellore.
2.	150/22	Sec.341, 269, 270, 188, 171-H r/w 149 IPC	Chinna Bazaar	Case is PT vide CC No.1365/24 in II AJMFC, Nellore.
3.	148/16	Sec.341. 143 r/w 149 IPC	Nawabpet	Case acquitted u/s 248 (1) CrPC in II AJMFC, vide CC No.2366/2016, Dt.07.12.2019.
4.	96/17	Sec.353, 341 r/w 34 IPC	Santhapet	Case is PT vide CC.No.6771/2021 in Hon'ble Special Mobile Court.
5.	341/21	Sec.341, 269, 270, r/w 34 IPC	Santhapet	Case is PT vide CC.No.1170/2022 in Hon'ble Special Mobile Court.
6.	133/17	Sec.143, 187, 341 353 r/w 149 IPC	Dargamitta	Case was acquitted u/s. 248 (1) CrPC by 5th AJMFC, Nellore on 14.05.2019 vide CC No.469/2018
7.	274/21	Sec.143, 341, 269, 270, 271, 290 r/w 149 IPC	Dargamitta	Case is PT vide CC.No.3267/2023 in 5th AJMFC, Nellore.
8.	59/16	Sec.143, 285, 341, 153-b r/w 149 IPC	Balaji Nagar	Case was acquitted u/s. 251 CrPC vide CC No.402/2016 by AJMFC, Nellore on 20.05.2018
9.	109/16	Sec 151 CrPC	TP Gudur	Preventive Arrest.

(B) Details about cases of conviction for criminal offences

Sl.	Name of the court & Date (s) of orders	Description of Offences (s) & punishment imposed	Maximum punshment imposed
	Not Applicable	Not Applicable	Not Applicable

Sd./-**MULAM RAMESH**
MLA CONTESTING CANDIDATE, NELLORE URBAN,
ANDHRAPRADESH STATE LEGISLATIVE ASSEMBLY -2024 (GENERAL)

కండువా వేసి ఆహ్వానిస్తున్న కోటంరెడ్డి

ప్రజాసేవకే వచ్చా..ఆదరించండి..

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వారి శ్రేయస్సు కోసం పాటుపడుతున్నానని ఆశీర్వదించి ఎన్నికల్లో గెలిపిస్తే మరింత ప్రజాసేవనందిస్తానని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు.నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 31వ డివిజన్, అంబాపురంకు చెందిన వైసిపి జిల్లా రైతు విభాగ కార్యదర్శి కూరపాటి మురళి నాయుడు, ములుమూడి గ్రామానికి చెందిన పులి రాంగోపాల్ వారి మిత్రబృందం రూరల్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నెల్లూరు రూరల్ తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో శనివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. టిడిపి అధికారంలోకి రాగానే నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను అందించి ప్రజల జీవితాలలో వెలుగు నింపుతా రన్నారు. అన్నా క్యాంటీన్లు, చంద్రన్న బీమా పథకాలు పునరుద్ధరిస్తారని వీటితోపాటు మరిన్ని సంక్షేమ పథకాలు ఇంటింటికీ అందిస్తారన్నారు. యువతకు ఉద్యోగ భద్రత కల్పించడంతోపాటు, రాష్ట్రానికి పరిశ్రమలు రప్పించడంతోపాటు, మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు కల్పిస్తారన్నారు. మహిళలకు భద్రతతో పాటు ఆర్థికంగా ఎదిగేందుకు రుణాలు అందిస్తారన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

ప్రజాస్వామిక మేనిఫెస్టో విడుదల

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలోని నెల్లూరు జిల్లా జర్నలిస్ట్ భవన్‌లో ప్రజాస్వామిక మేనిఫెస్టో ప్రకటించి, అనంతరం కాంగ్రెస్ పార్టీకీ, దాని మిత్ర పక్షాలుగా ఉన్న కమ్యూనిస్టు, విసికె పార్టీల అభ్యర్థులకు ఓటువేయండి అంటూ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారత్ బచావో రాజకీయ పార్టీ కాదని, బీ ఏ ఒక్క పార్టీ అనుబంధ వేదిక కాదన్నారు. జాతీయోద్యమ ఆకాంక్షలకు అనుగుణంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగ ప్రవేశికలో రాసినట్లు పౌరులందరికీ సాంఘిక ఆర్థిక రాజకీయ న్యాయాన్ని ఆలోచన, భావ ప్రకటన, విశ్వాసం, ధర్మం, ఆరాధనలలో స్వాతంత్ర్యాన్ని అంతస్తులోను, అవకాశా ల్లోను సమానత్వాన్ని చేకూర్చుతూ ప్రజలందరి మధ్య సౌభ్రాతత్వాన్ని రూపొందిస్తూ, రాజ్యాంగాన్ని రచించారన్నారు.

కార్పొరేట్ ఫాసిజాన్ని నెలకొల్పదలుచుకున్న ఆర్యస్యాస్ వంద సంవత్సరాల దుర్మార్గమైన ఎజెండాను 10 సంవత్సరాలుగా బిట్ బైబిట్ మోడీ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. 2004 ఎన్నికల్లో ఈ ప్రభుత్వాన్ని గద్దెదించకపోతే, ఇండియా/భారత్ కనుమరుగు అయ్యే ప్రమాదం నిజంగా ఉందని యావత్ భారత దేశ ప్రజలకు భారత్ బచావో విన్నవించుతో ందన్నారు.బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి తీరని దారుణమైన అన్యాయం చేసిందన్నారు. ప్రత్యేక రైల్వే జోన్ను గంగలో కలిపారన్నారు. వాగ్దానాలను ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ, దాని మిత్ర పక్షాలు సిపిఐ(ఎం), సిపిఐ, సిపిఐ(ఎం-ఎల్), విసికె పార్టీల అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను భారత్ బచావో కోరుతుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఎం ఎఫ్ గోపీనాథ్, చిగురుపాటి భాస్కరరావు, గూడూరి సీతామహాలక్ష్మి, చెల్లి రత్నశ్రీ, కోలా.సవజ్యోతి, అందే శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా
ఆదివారం 5
మే 2024

నేటి నుంచి పోస్టల్ బ్యాలెట్ పోలింగ్..!

- టిపిగూడూరులో 260 ఓట్లు..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

సార్వత్రిక ఎన్నికలు 13వ తేదీన జరగనున్న విషయం తెలిసిందే. ఈ ఎన్నికల్లో భాగంగా 5 నుంచి 7వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రక్రియ జరగనుంది. ఈ మేరకు మండలంలో మొత్తం 260 మంది వివిధ శాఖల ప్రభుత్వ సంస్థల ఉద్యోగులకు పోలట్ బాక్స్ ఓట్లు ఉన్నట్టు తెలుస్తోంది. వీరికి ఎన్నికల అధికారులు నెల్లూరు బుజబుజ నెల్లూరు సమీపంలోని క్యూబా ఇన్‌జినీరింగ్ కళాశాలలో పోలింగ్ బూత్ ఏర్పాటు చేశారు. ఈ నెల 3వ తేదీ నుంచి ఓట్ ఫ్రమ్ హోం పోలింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. 5వ తేదీతో ఓట్ ఫ్రం హోం పోలిం గ్ ప్రక్రియ ముగియనుంది. మండలంలో మొత్తం 31 మంది 85 ఏళ్ల వయస్సు దాటిన వృద్ధులు ఉన్నారు. వారిలో మాచర్లవారిపాలెం గ్రామానికి చెందిన నాయుడు సుదర్శనమ్మ మతి చెందినట్లు తెలుస్తోంది. దాంతో మిగిలిన 30మంది వయోవృద్ధులు ఎన్నికల కమిషన్ కల్పించిన ఓ ట్ ఫ్రం హోం ప్రక్రియను ఉపయోగించుకుంటున్నారు. 3వ తేదీన 13 మంది, 4న 8 మంది, పం డుటాకులు ఇంటి నుంచి తమ ఓటు హక్కు ను వినియోగించుకోగా, 5వ తేదీ మరో 9మంది వృద్ధులు ఓటు వేయనున్నారు. పోలింగ్ ప్రక్రియ కు వైసిపి తరపున ఏజెంట్‌గా కోవెరపాలెం గ్రామ పంచాయతీ సర్పంచ్ తలమంచి సురేంద్ర బాబు, టిడిపికి సంబంధించి అదేగ్రామానికి చెందిన టిడిపి ప్రధాన కార్యదర్శి ముత్యాలు శ్రీనివాసులు ఏజెంట్ గా వ్యవహరి స్తున్నారు. రాజకీయ బద్ధ శత్రువులైన సురేంద్ర బాబు, శ్రీనివా సులు ఒకే పంచాయతీకి చెందిన వారు మాత్రమే కాకుండా బంధుత్వం కలిగి ఉండడం గమనార్హం.

ఇంటి నుంచి ఓటు వేస్తున్న వృద్ధురాలు

రాష్ట్రాభివృద్ధికి సహకరించండి

ప్రజాశక్తి-కావలి

రాష్ట్రాభివృద్ధికి సహకరించి, టిడిపికి ఓటు వేయాలని కావలి నియోజకవర్గ టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి (కావ్య క్రిష్ణారెడ్డి) ప్రజలను కోరారు. శనివారం ఆయనతోపాటు పట్టణంలోని 27, 28, 30, 32, 33, 34, 37, 40 వార్డులలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, టిడిపి, బిజెపి, జనసేన నాయకులతో కలసి ప్రచారం నిర్వహించారు. వార్డుల్లో పర్యటించిన వారికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. పూలవర్షం కురిపిస్తూ అభిమానులు వార్డుల్లోకి ఆహ్వానం పలికారు. ఇంటింటికీ వెళ్లి కూటమి అధికారంలోకి వస్తే చేపట్టబోయే సంక్షేమ పాలన, గడిచిన ఐదేళ్ల జగన్ పాలనను ప్రజలకు ఆయన వివరించి, త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఓట్లు వేసి తనను ఎంఎల్ఎగా, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ఎంపిగా గెలుపించాలని కోరారు. అనంతరం కావ్య క్రిష్ణారెడ్డి, బీద రవిచంద్ర మాట్లాడుతూ మూడు రాజధానుల పేరుతో రాష్ట్రానికి అరాచక పాలన అందించిన ఘనత జగన్‌దేనని అన్నారు. ఒక్క అవకాశం పేరుతో అధికారాన్ని చేపట్టి అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. సంక్షేమాన్ని తీసుకువచ్చిందే తెలుగుదేశం పార్టీ అని, అందుకు ఎన్‌టిఆర్ ప్రజల గుండెల్లో నిలిచిపోయారంటూ ఆయన ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను, సంస్కరణలను ప్రస్తావించారు. అదే ఒరవడిని టిడిపి అధినేత చంద్రబాబు కొనసాగిస్తున్నారని వివరించారు. జాబ్ క్యాలెండర్ పేరుతో జగన్ మోసం చేశారని దుయ్యబట్టారు. డిఎస్‌సి పేరుతో నిరుద్యోగులను మోసం చేశారన్నారు. కూటమి శక్తిని ఎవరూ ఆపలేరని అన్నారన్నారు. చంద్రబాబు అధికారం చేపట్టగానే తొలి సంతకం మెగా డిఎస్‌సిపైనే పెడతారన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై చంద్రబాబు రెండో సంతకం చేస్తారన్నారన్నారు. రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు ఇది ఆఖరి పోరాటమని తెలిపారు. ఈ పోరాటంలో న్యాయ నిర్ణేతలు ఓటర్లే అని తెలిపారు. దోచుకోవడం, దాచుకోవడం తప్ప అభివృద్ధికి తెలియని రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు. కావలిలో ఉన్న అరాచక స్థితి తొలగాలన్నా, శాంతియుత వాతావరణం ఉండాలన్నా, ప్రజలు స్వేచ్ఛగా జీవించాలన్నా, కమీషన్ల సంస్కృతి తొలగి ప్రభుత్వాఫీసుల్లో సమయపాలనతో పనులు జరగాలన్న తనను ఎంఎల్‌ఎగా ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు. వెంగళరావు నగర్ 100 అడుగుల రోడ్‌తో ఫైర్ ఆఫీస్ రోడ్‌ను అనుసంధానం చేసి కచ్చేరిమిట్ట ప్రాంతాన్ని వ్యాపార కేంద్రంగా మారుస్తానన్నారు. పెండింగ్‌లో ఉన్న సిసిరోడ్లు పూర్తిచేసి, ప్రతి ఇంటికి సురక్షిత కొళాయి ఇచ్చి, ఇతర వసతులు కల్పించి అభివృద్ధికి సరైన నిర్వచనం చెబుతానన్నారు. అరాచక వాదులు సాగించిన ధమనకాండను గమనించాలని, ఐదేళ్లుగా కావలిలో పడకేసిన అభివృద్ధిని గుర్తెరగాలని కోరారు. రాష్ట్ర ప్రజలు అభివృద్ధి చేసే టిడిపిని ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్‌డిఎ కూటిమి అందరికీ అండగా ఉంటుందని, అధికారంలోకి వచ్చిన తరువాత అందరి సమస్యలు పరిష్కరిస్తుందని భరోసానిచ్చారు. రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులు మారాలంటే ఓట్లేసి తనను ఎంఎల్‌ఎగా, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ఎంపిగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, మొగిలి కల్లయ్య, మన్నవ రవిచంద్ర, గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, బిజెపి నాయకులు సివిసి సత్యం, గుండ్లపల్లి భరత్ కుమార్ యాదవ్, అంచిపాక కమల, కుట్టుబోయిన బ్రహ్మానందం, మందా కిరణ్, పూనూరు మాధవి, జనసేన నాయకులు పొబ్బా సాయి విఠల్, సమ్మను వెంకట సుబ్బయ్య, ఆలా శ్రీనాద్, తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రచారంలో పాల్గొన్న కావ్యక్రిష్ణారెడ్డి, బీద రవిచంద్ర

ఓటు వేయాలని కోరుతున్న మేకపాటి కీర్తిరెడ్డి

మేకపాటి కీర్తిరెడ్డి ప్రచారం

ప్రజాశక్తి-సంగం

సంగంలో మాజీమంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి సతీమణి మేకపాటి కీర్తిరెడ్డి రెండో రోజు శనివారం ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. ఈ సందర్భంగా ఆమెకు వైసిపి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంపిణీ చేస్తూ వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డి, ఎంపి అభ్యర్థి విజయసాయి రెడ్డిలను గెలిపించాలని కోరారు. మేకపాటి కీర్తిరెడ్డి ప్రతీ ఒక్కరినీ నవ్వుతూ ఆప్యాయంగా పలకరిస్తూ ప్రచారాన్ని ముందుకు సాగించారు. ప్రజలు సైతం ఆమెకు అపూర్వ స్వాగతం పలుకుతున్నారు. ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తుందన్నారు. సిఎం జగన్మోహన్ రెడ్డినీ మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి రావుల లక్ష్మి, వైసిపి నాయకులు రఘునాథ్ రెడ్డి, రావుల ప్రసాద్ గౌడ్, శివాలయం చైర్మన్ రవీంద్ర బాబు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దుగ్గి అనీల్, వైసిపి యువజన విభాగం అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, పోలిశెట్టి ఆంజనేయులు, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి హయాంలో వ్యవసాయానికి ప్రాధాన్యత

ప్రజాశక్తి-జలదంకి

టిడిపి హయాంలో రైతులకు 9 గంటల విద్యుత్ ఇవ్వడమే కాకుండా, 90 శాతం సబ్సిడీతో వ్యవసాయ పనిముట్లను, రైతు రథాల ద్వారా ట్రాక్టర్లను ఇచ్చి, మద్దతు ధర కల్పించి వ్యవసాయాన్ని పండుగ చేసిన ఘనుడు టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు అని టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ పేర్కొన్నారు. శనివారం ఆయన టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలతో కలిసి జలదంకి మండలం గోపన్న పాలెం, టెంకవారి పాలెం, నెహ్రూ నగర్ కాలనీ, కర్మోరి వారి పాలెం, అప్పారావుతోట, కమ్మపాలెం, చామదల పంచాయతీల్లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. యువత భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, సమస్యలు తెలుసుకుంటూ కరపత్రాలు అందజేస్తూ ఓట్లను అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2019లో టిడిపి అధికారంలోకి వచ్చి ఉంటే పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యేదని, అమరావతిని పూర్తిచేసే వారిని తెలిపారు. రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకువచ్చి యువతకు ఉద్యోగాలు కల్పించే వారన్నారు. ముందుచూపు బాబుది, కోడి కత్తి, చెల్లెమ్మల వెన్ను పోట్లు జగన్ వి అని అన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలన్నారు. అదేవిధంగా గ్రామాల్లోని ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీనిచ్చారు. అభివృద్ధి టిడిపి హయాంలో మాత్రమే జరిగిందన్నారు. ఇళ్లు, రోడ్లు, కాలువలు, తదితర అన్ని అభివృద్ధి పనులు చేసింది టిడిపి ప్రభుత్వమే అన్నారు. మోడీ సహకారంతో రాష్ట్ర ప్రజల తలరాతలను చంద్రబాబు, పవన్ కళ్యాణ్ మార్చనున్నారని, బంగారు భవిష్యత్‌ను ఇవ్వనున్నారని తెలిపారు. వైసిపి ప్రభుత్వంలో దోచుకోవడం, దాచుకోవడంపైనే ఎంఎల్ఎకు శ్రద్ధ తప్ప, అభివృద్ధి చేయడంలో లేదన్నారు. రైతు వ్యతిరేక ప్రభుత్వం వైసిపి అని రాక్షస పాలనకు చరమగీతం పాడాలని కోరారు. మేకపాటి రాజగోపాల్ రెడ్డి ని గెలిపిస్తే ఉదయగిరి అంధకారం అవుతుందని, దోపిడీ, దౌర్జన్యాలు అధికమవుతాయని తెలిపారు. ఆయన దౌర్జన్యాలు, దోపిడీలకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ప్రజలపై ఉందన్నారు. గెలవకమునుపే ఓటర్లను బెదిరిస్తున్నారని గెలిచిన తర్వాత వారి రౌడీయిజం ఎలాగ ఉంటుందో ప్రజల గమనించాలన్నారు. పొదుపు గ్రూపులను ప్రవేశపెట్టిన చంద్రబాబు మహిళల ఆర్థిక స్వావలంబనకు కృషి చేశాడన్నారు. అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు రావాల్సిన అవసరం ఉందన్నారు. ఎంఎల్‌ఎగా కాకర్ల సురేష్ అనే తనను, ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. అవ్వ తాతలను వద్ద ఆశీర్వాదాలు అందుకున్నారు. ఆడపడుచులను ఆప్యాయంగా పలకరించారు. అన్నదమ్ములను అక్కున చేర్చుకుని త్వరలోనే మీ కష్టాలు తీరుతాయని అభయమిచ్చారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. చంటి బిడ్డలను ఎత్తుకొని ముద్దాడారు. పల్లె జనం పూలవర్షం కురిపిస్తూ బాణాసంచాలు కాలుస్తూ, బ్యాండ్ మేళాలతో స్వాగతాలు పలికారు. కార్యక్రమంలో కాకర్ల సురేష్ తనయుడు కాకర్ల సంహిత్, మండల కన్వీనర్ పులుగుంట మధు మోహన్ రెడ్డి, నియోజకవర్గ రైతు విభాగ అధ్యక్షులు పూనూరు భాస్కర్ రెడ్డి, పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు ఒంటేరు జయచంద్ర రెడ్డి, చేవూరు జనార్దన్ రెడ్డి, గంట అశోక్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు పచ్చ మనీషా చౌదరి, పచ్చా పెంచల నాయుడు, మాదిరెడ్డి సుబ్బారెడ్డి, పొంకు మాల్యాద్రి, మాగంటి యానాదులు, నల్లమోతు చెంచు నాయుడు, గాలం దర్గా బాబు, ఉప్పుటూరు సుధీర్ బాబు, ఐ టి డి పి ఏగూరు రఘు, మునగాల తిరుమలరెడ్డి, మునగాల వెంకటేశ్వర్లు రెడ్డి, తదితర ముఖ్య నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్

కాంగ్రెస్‌లో చేరికలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు నియోజకవర్గంలో బోయిలచిరువెళ్ల గ్రామంలో దాదాపు 100మందికి పైగా యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాష్ట్రంలోనూ, దేశంలోనూ గత ప్రభుత్వాలు ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీలపై దుర్మార్గపు వైఖరితో విసుగు చెందిన యువత రాజ్యాంగాన్ని పరిరక్షించాలంటే రాష్ట్రంలోనూ, దేశంలోనూ కాంగ్రెస్ అధికారం రావాలని వందలమంది యువకులు వైసిపి, టిడిపిల నుండి కాంగ్రెస్‌లో చేరుతున్నారని సీనియర్ నాయకుడు డాక్టర్ తానికొండ దామోదర రావు అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ పిసిసి మెంబర్ డాక్టర్ చేపూరు చిరంజీవి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నాగరాజు, కళ్యాణ్ తదితరులున్నారు.

'కావలి'ని అభివృద్ధి చేస్తా..

ప్రజాశక్తి-కావలి

అధికార, ప్రతిపక్ష పార్టీల అభ్యర్థుల మాయమాటలు నమ్మి కావలి నియోజకవర్గ ప్రజలు మరోసారిమోసపోవద్దని స్వతంత్ర అభ్యర్థి పసుపులేటి సుధాకర్ సతీమణి పసుపులేటి సుగుణమ్మ అన్నారు. పట్టణంలోని పలు వార్డుల్లో శనివారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికుల నుంచి అపూర్వ ఆదరణ లభిస్తుందని, ఇక తమకు ఎలాంటి పదవులు లేకపోయినా పుట్టిన ఊరి కోసం సొంతనిధులతో సేవా కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించామని ఆమె తెలిపారు. కరోనా వంటి కష్ట కాలంలో ప్రతి ఇంటికి నిత్యావసరాలు నుంచి అవసరమైన అన్ని రకాల వస్తువులను పంపించామన్నారు. అలానే గ్రామగ్రామాన విద్యుత్ దీపాలు, నీటి వసతి కల్పించామని, ప్రజలంతా తమ వైపే ఉన్నారని అన్నారు. ప్రధానంగా బడుగు బలహీన వర్గాల నుంచి పోటీ చేస్తున్న సుధాకర్‌కు కావలి ప్రజలు మద్దతుగా ఉన్నారని,ఎన్నికల్లో తాము భారీ మెజార్టీతో గెలుపొందబోతున్నామని వెల్లడించారు. గెలిచిన వెంటనే నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తామని సుగుణమ్మ వెల్లడించారు. తన భర్తకు గాజుగ్లాసు గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని పసుపులేటి సుగుణమ్మ విజ్ఞప్తి చేశారు.

ప్రచారం నిర్వహిస్తున్న పసుపులేటి సుగుణమ్మ

హామీలన్నీ అమలు చేశాం..

ప్రజాశక్తి-సీతారామపురం

మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ప్రతి హామీని నెరవేర్చి ప్రజలు మెచ్చిన నాయకుడిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిలిచారని రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్ పిసి అల్లూరు రాజు తెలిపారు. శనివారం సీతారామపురం పంచాయతీ పరిధిలోని నారాయణమ్మ పేట, పండరంగి గ్రామాల్లో వైసిపి అభ్యర్థుల తరపున విస్తృత ప్రచారం నిర్వహించారు. డమ్మీ ఈవిఎం పాడ్ ద్వారా ప్రజలకు ఏ విధంగా ఓటు వేయాలో అవగాహన కల్పించారు. ఈవిఎం ప్యాడ్లలో నాలుగవ వరసలో ఉన్న వైసిపి ఫ్యాన్ గుర్తును చూపి బటన్ నొక్కాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అందరి అభివృద్ధిని ఆకాంక్షిస్తూ సాధ్యమయ్యే పనులను మాత్రమే మేనిఫెస్టోలో పొందుపరిచి ప్రజల ముందుకు వైసిపి ప్రభుత్వం ముందుకు వస్తుందన్నారు. సాధ్యం కానీ హామీలను ఇచ్చి చంద్రబాబు నాయుడు మరోసారి రాష్ట్ర ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారన్నారు. నవరత్నాలను యథావిధిగా కొనసాగిస్తూ వాటికి అదనంగా మరికొన్ని సంక్షేమ పథకాలను చేరుస్తూ రాష్ట్ర ప్రజలను అన్ని విధాల ఆదుకునే ప్రయత్నం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్నారని, ప్రతి ఒక్కరూ రాబోయే ఎన్నికలలో ఓటు వేసి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మరోసారి అధికారంలోకి వస్తేనే ఉదయగిరి నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. ఉదయగిరి ఎంఎల్ఎగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి, నెల్లూరు ఎంపిగా వేణుబాక విజయ్‌సాయి రెడ్డిలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. కార్యక్రమంలో చిన్న నాగంపల్లి మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, స్థానిక వైసిపి నాయకులు కటారి శ్రీనివాసులు, బావులూరి శ్రీనివాసులు, పిడతల ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఓ వైపు ఎండకాక.. మరోవైపు నీరురాక..!

- గొంతెండుతోన్న ఇస్కపాలెం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ఓవైపు అగ్నిగోళంలా భగభగ మండుతున్న ఎండలు.. మరో వైపు తాగునీటి ఎద్దడి వెరసి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు వర్ణణా తీతంగా మారాయి. వివరాల్లోకి వెళితే.. తోటపల్లి గూడూరు మండలం, ఇస్కపాలెం గ్రామంలో గత నెల రోజుల నుంచి తాగునీటి సరఫరా ఆగిపోయింది. పరిపాలన అధికారుల చే తుల్లోకి వెళ్ళినప్పటి నుంచి గ్రామంలో ఈ దుస్థితి ఏర్పడింది. గతంలో ఎన్నడూ లేని విధంగా భానుడు తన ప్రకోపాన్ని ప్రదర్శిస్తున్నాడు. ఈ నేపథ్యంలో తాగునీరు బంద్ కావడంతో ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ గ్రామంలో వెయ్యికి పైగా కుటుంబాలు వున్నాయి. ఈ కుటుంబాలకు ప్రభుత్వం తాగునీటి వసతి కల్పించేందుకు సుమారు అర కిలోమీటర్లు దూరంలో వున్న కోదండరామపురం ప్రాంతం నుంచి డైరెక్ట్ పంపింగ్ సిస్టం ద్వారా తాగునీటి సౌకర్యం కల్పించింది. ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ ప్రకటించడంతో ప్రజాప్రతినిధుల నుంచి అధికారుల చేతుల్లోకి పరి పాలన వెళ్ళింది. అప్పటి నుంచి అంటే దాదాపుగా 20 రోజుల నుంచి తాగునీటి సరఫరా నిలిచిపోయింది. తాగునీటి ఎద్దడి సమస్య గురించి సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎటువంటి ప్రయోజనం లేకుండా పోయిందని ప్రజలు వాపోతున్నారు. మండుటెండల్లోనూ గుక్కెడు నీటి కోసం నరకయాతన పడుతున్నారు. మానవ మనుగడకు నీళ్లు ఎంతో ఆవశ్యకం. ప్రజలకు నీళ్లను ఎంతిస్తున్నామన్న దానిపైనే దేశ ప్రగతి కూడా ఆధారపడి ఉంటుంది. ఈ నేపథ్యంలో ఇస్కపాలెం గ్రామంలో పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. వేసవి వచ్చిందంటే చాలు.. గుక్కెడు తాగునీటి కోసం ప్రజలు అల్లాడిపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు జోక్యం చేసుకొని తాగునీటి ఎద్దడిని పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న మేకపాటి అభినవ్‌రెడ్డి

అభినవ్ రెడ్డి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-ఉదయగిరి

మండలంలోని పలు పంచాయతీలో వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి తనయుడు మేకపాటి అభినవ్ రెడ్డి శనివారం విస్తత ఎన్నికల ప్రచారం చేశారు. మండల పరిధిలోని ఆర్లపడియ పంచాయతీ సర్పంచ్ ముట్టుకొందు లక్ష్మీనారాయణమ్మ తిరుపతి రెడ్డి, కృష్ణంపల్లి సర్పంచ్ అక్కి ప్రమీల భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో మేకపాటి అభినవ్ రెడ్డి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడపగడపలో మహిళలు అవ్వ తాతలు అక్క చెల్లెలు చూపుతున్న ఆదరాభిమానాలు మా నాన్న మేకపాటి రాజగోపాల్ రెడ్డి గెలుపు ఖాయమన్నారు. మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గం అభివృద్ధి రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకం కొనసాగాలన్నా జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని మేకపాటి రాజగోపాల్ రెడ్డి, ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. అప్పుడే మనప్రాంతం రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. 13న జరిగే ఎన్నికల్లో వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డిని, ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి గెలుపునకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించుకొనే బాధ్యత మనందరిపై ఉందన్నారు. అనంతరం చెరువుపల్లిలో మాజీ సర్పంచ్ మూలే సుబ్బారెడ్డి స్థానిక నాయకులతో ప్రచారం చేశారు. ముందుగా ప్రతి పంచాయతీలోని గ్రామ గ్రామాన బాణసంచాలు మేళ తాళాలు మంగళహారతులు పూల స్వాగతాల మధ్య ఇంటింటా ప్రచారం ముమ్మరం చేశారు. కార్యక్రమంలో ఎంపిపి మూలె పద్మజ వినయ్‌రెడ్డి, రాష్ట్ర సాహిత్య అకాడమీ డైరెక్టర్ అక్కి భాస్కర్ రెడ్డి, సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వర రెడ్డి, సొసైటీ అధ్యక్షులు రమణారెడ్డి, మండల సచివాలయం కన్వీనర్ కల్లూరి కృష్ణారెడ్డి, యువ నాయకులు రాజారెడ్డి దిలీప్ పాల్గొన్నారు.

చంద్రబాబుకు చెంచలబాబు సన్మానించిన

ప్రజాశక్తి-ఉదయగిరి

టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి మాజీ జెడ్‌పి చైర్మన్ చెంచల బాబు యాదవ్ సన్మానించారు. శనివారం నెల్లూరు పర్యటన విచ్చేసిన చంద్రబాబు నాయుడును ఆయన కలిసి స్వాగతం పలికారు. అనంతరం ఆయనను సన్మానించి హెలిప్యాడ్ వద్ద వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ అన్ని అసెంబ్లీ స్థానాలను టిడిపి గెలుపు కోసం కృషి చేయాలని కోరినట్లు చెంచల బాబు యాదవ్ తెలిపారు.



జగనన్నతోనే సంక్షేమ పాలన సాధ్యం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

సంక్షేమ పాలన కొనసాగాలంటే మళ్లీ సిఎం జగన్‌మోహన్ రెడ్డిని గెలిపించుకోవాలని, అందుకు ప్రజలందరి సహకారం మెండుగా ఉండాలని, ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి మాతృమూర్తి మేకపాటి మను మంజరి అన్నారు. శనివారం పట్టణంలోని చావడి సెంటర్ నుండి వైసిపి నాయకులు కౌన్సిలర్లు మహిళలతో కలిసి 6,10,11 వార్డులో పరిధిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె గడపగడపకు తిరుగుతూ కరపత్రాలు అందజేశారు. సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికలలో ఆత్మకూరు నియోజకవర్గం ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డిని, ఎంపి అభ్యర్థిగా వేణుంబాక విజయసాయిరెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, జెసిఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లారెడ్డి అనసూయమ్మ, చిల్లూరు మంజుష, ఐ వి రమణారెడ్డి, కొండా వెంకటేశ్వర్లు, నోటి వినయ్‌కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

ప్రచారంలో పాల్గొన్న మేకపాటి మను మంజరి

నల్లపరెడ్డి వైఖరితోనే టిడిపిలో చేరికలు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

స్థానిక ఎంఎల్ఎ నిర్లక్ష్యం వల్లే వైసిపిని వీడే నాయకులు తన వద్దకు వస్తున్నారని టిడిపి కూటమి ఎంఎల్ఎ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. మండలంలోని నీడుముసలి, ముదివర్తి పాలెం, కృష్ణాపురం గ్రామాల్లో ప్రశాంతి రెడ్డి పర్యటించి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గంలో ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. నియోజకవర్గంలో జరిగే అన్యాయాలను చూసి నాయకులు ప్రజలు ఓర్చుకోలేక వైసిపి ప్రభుత్వం వీడి టిడిపిలో చేరుతున్నారని తెలిపారు. వెన్నుపోటు దారులు, వెన్నుపోటు దారులు అని అంటున్న ప్రసన్నకుమార్ రెడ్డి ఎన్ని పార్టీలు వీడి వెన్నుపోటు పొడిచాడో ప్రజలందరికీ తెలుసన్నారు. టిడిపి ప్రభుత్వంలో మంత్రి పదవిని అనుభవించి టిడిపికి వెన్నుపోటు పొడిచిన ప్రసన్నకుమార్ రెడ్డి ఇప్పుడు టిడిపిలో చేరిన నాయకులందరినీ వెన్నుపోటు దారులు అనడం ఏమిటి అని ప్రశ్నించారు. టిడిపి అధికారంలోకి వస్తే అభివృద్ధి బాగుంటుందనే ఉద్దేశంతో ప్రజలందరూ టిడిపి వైపు మొగ్గు చూపుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు రావెళ్ళ వీరేంద్ర చౌదరి, నెల్లూరు పార్లమెంటరీ కార్యనిర్వహక కార్యదర్శి చెంచు కిషోర్ బాబు, దువ్వూరు మధురెడ్డి, పవనమ్మ, జనార్దన్ రెడ్డి, సిఘాకొల్లు నాగారజు, సుబ్రమణ్యం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

అభివృద్ధి చేసి చూపిస్తా..

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని గోవిందంపల్లి, పాతాళపల్లి, ముస్తాపురం, మంచాలపల్లి, వరికుంటపాడు, కమ్మవారిపల్లి, కంభంపాడు, సోమశిల గ్రామాలలో శనివారం టిడిపి ఆత్మకూరు నియోజకవర్గం అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధి చెందా లంటే టిడిపిని చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. గతంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. టిడిపి ప్రభుత్వం వస్తే పేద బడుగు బలహీన వర్గాలకు రైతులు మహిళలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని వాళ్ల అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పాతాళపల్లి నాయకులు ఓబుల్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకట్ రమణారెడ్డి, ముస్తాపురం నాయకులు సంజీవరాజు, కమ్మవారిపల్లి నాయకులు సాంబయ్య నాయుడు, ప్రసాద్ నాయుడు, పడమటి కంభంపాడు నాయకులు ఉద్యబోయిన లక్ష్మారెడ్డి, సర్పంచ్ కత్తి లావణ్య, పెంచలయ్య, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆనం రామనారాయణరెడ్డి

మాట్లాడుతున్న నాయకులు

ముఖ్య నాయకులతో సమీక్ష

ప్రజాశక్తి-కలిగిరి

వింజమూరు మండల కేంద్రంలోని బొమ్మరాజు చెరువు సమీపంలో టిడిపి ప్రధాన పార్టీ కార్యాలయంలో కాకర్ల సునీల్ ఆధ్వర్యంలో చిరంజీవి రెడ్డి సారథ్యంలో మండల కన్వీనర్ బిజ్జం వెంకట కృష్ణారెడ్డి అధ్యక్షతన కలిగిరి ముఖ్య నేతలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాకర్ల సునీల్ మాట్లాడుతూ విభేదాలు పక్కన పెట్టి పాత కొత్త కలయికతో ఐకమత్యంగా పనిచేసే తెలుగుదేశాన్ని గెలిపించాలన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలను క్షుణ్ణంగా తెలియపరిచారు. తెలుగుదేశం గెలుపే అజెండాగా ముందుకు పోవాలన్నారు. ఏవైనా చిన్నచిన్న సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. కార్యక్రమంలో మండల ముఖ్యనాయకులు మాజీ కన్వీనర్ తాతయ్య, మండల రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక సెక్రటరీ బొల్లినేని రామారావు, కాకు మహేష్, సిద్దులనాయుడు, నంబూరి, సీనియర్ నాయకులు, మదన్ కుమార్, ఉదయగిరి నియోజక వర్గ తెలుగు యువత అధ్యక్షులు, ఊస మధు, నెల్లూరు పార్లమెంట్ తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంగమ నాయుడు, సర్పంచులు, ఎంపిటిసిలు, ఇతర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణ 38వ వార్డు వైకుంఠపురంకు చెందిన వలంటీర్ అలాగే పలువురు వైసిపి నాయకులు వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. కావలి టిడిపి కార్యాలయంలో శనివారం 38వ వార్డు ఇన్‌ఛార్జి బెజవాడ రవీంద్ర, వల్లెపు కిషోర్, బెజవాడ ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వలంటీర్ పల్లపు జయశ్రీ, వైసిపి నేతలు పల్లపు ప్రభాకర్, పల్లపు శివకృష్ణ, పల్లపు సరిత, తన్నీరు మాల్యాద్రి, తన్నీరు కోటేశ్వరమ్మ, కుంచల ప్రవళిక, మల్లి కోటేశ్వరి తదితరులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. కూటమి కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి వారికి టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని వారికి హామీనిచ్చారు. నాయకుల వరుస చేరికలతో కావలి నియోజకవర్గంలో టిడిపి భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని ప్రజలు భావిస్తున్నారు. కార్యక్రమంలో వార్డ్ నాయకులు ఇంటూరి భాస్కర్ రావు పాల్గొన్నారు.

పొగాకు బేళ్లు కొనుగోలు

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని డిసిపల్లి పొగాకు వేలం కేంద్రానికి పలు గ్రామాలకు చెందిన రైతులు 1040 పొగాకు బేళ్లను వేలం కేంద్రానికి తీసుకురాగా, వీటిలో 805 పొగాకు బేళ్లను పలు కంపెనీలకు చెందిన వ్యాపారస్థులు కొనుగోలు చేశారనివేలం నిర్వహణాధికారి రాజశేఖర్ తెలిపారు. వివిధ కారణాలతో 221పొగాకు బేళ్ళను తిరస్కరించారన్నారు. వీటిలో ఎన్ఎస్57ఎన్ బి155సిఆర్ 09ఉన్నాయని, అధిక బరువుతో ఉన్న14పొగాకు బేళ్లను వేలానికి తిరస్కరించారని తెలిపారు. కిలో పొగాకు గరిష్ట ధర రూ.297కాగా కనిష్ఠ ధర రూ.205, సగటు ధర రూ.264.97నమోదు కాగా, వేలంలో 18మంది కంపెనీ వ్యాపారస్థులు పాల్గొన్నారన్నారు.

వైసిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-ఉదయగిరి

అభివృద్ధి ప్రదాత మేకపాటి రాజగోపాల్ రెడ్డిని అన్ని వర్గాల వారు ఆశీర్వదించాలని జెడ్‌పి కోఆప్షన్ మెంబర్ షేక్ గాజుల తాజుద్దీన్ ఓటర్ల అభ్యర్థించారు. శనివారం స్థానిక పట్టణ పరిధిలోని గుప్తా బజార్ ప్రాంతంలో ఆయన వైసిపి తరపున ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి కరపత్రాలను ఇంటింటికి పంచుతూ మేకపాటి సోదరులు మెట్ట ప్రాంతానికి చేసిన అభివృద్ధి గురించి ఆ ప్రాంత వాసులకు వివరించారు. మేకపాటి రాజమోహన్ రెడ్డి ఉదయగిరి ప్రాంతానికి చేసిన సేవలను దృష్టిలో ఉంచుకొని ఆయన తమ్ముడైన మేకపాటి రాజగోపాల్ రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. మే 13న జరిగే ఎన్నికలలో ఓటేసి ఎంపి అభ్యర్థిగా విజయసాయిరెడ్డిని, ఎంఎల్ఎ అభ్యర్థిగా మేకపాటి రాజగోపాల్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని ఆ ప్రాంత ప్రజలను కోరారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, ధర్వేష్ మోహిద్దీన్, కరీంబాషా, ఖాసింసా, బాబు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : కరోనా సమయంలో వేమిరెడ్డి దంపతులు ఎక్కడికి వెళ్లారని రాష్ట్ర పశుగనణాభివృద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్ యాదవ్ ప్రశ్నించారు. మండలంలోని గంగపట్నం, పల్లిపాలెం గ్రామంలో జొన్నవాడ ఆలయ చైర్మన్ మపూలురు శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో నల్లపరెడ్డి పుజితారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఇంటికి వెళ్లి ఫ్యాను గుర్తుపై తమ ఓటును వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలంతా తమకు బ్రంహారథం పడుతున్ననారన్నారు. అనంతరం రాష్ట్ర పశుగనణాభివృద్ధి సంస్థ చైర్మెన్ గొల్లపల్లి విజయ్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఏసీ కార్లలో, ఏసీ బస్సుల్లో ప్రయాణించే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి పేదల కష్టాలు ఎలా తెలుస్తాయన్నారు. కరోనా సమయంలో నిత్యం ప్రజల మధ్య ఉన్న వ్యక్తి ప్రసన్నకుమార్ రెడ్డి అని, ఇతర రాష్ట్రాలకు ఇతర దేశాలకు వెళ్లి తలదాచుకున్న వ్యక్తులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అనీ అన్నారు. పెత్తందార్లు తమ స్వలాభం కోసం టిడిపిలోకి వెల్లరు తప్పా పేదాలంతా వైసిపిలోనే ఉన్నారన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు మావులురు అభినయ్ రెడ్డి, సిగినం సుబ్రమణ్యం, పంబాల జనర్ధన్ రెడ్డి, నిరంజన్,మహీధర్ రెడ్డి, ఫణినాయుడు, తంభు గంగమ్మ, తంబు వెంకటేశ్వర్లు, అంగా ఫకీర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ బోగోలు మండల ఉపాధ్యక్షురాలు, బిట్-1 ఎంపిటిసి మద్దిబోయిన పద్మమ్మ, మాజీ సర్పంచ్ సాతుపాటి ఉదయ్‌కుమార్ విశ్వనాథరావుపేట గ్రామంలో శనివారం ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి కరపత్రాలను అందజేశారు. వారు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పేదలకు, రైతులకు, మధ్యతరగతి కుటుంబాల వారికి సమాన న్యాయం జరిగిందని, ఇచ్చిన హామీలు 99 శాతం నిలబెట్టుకున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు. రానున్న ఎన్నికల్లో కావలి శాసనసభ్యుడిగా పోటీ చేస్తున్న రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డికి పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న విజయసాయి రెడ్డికి ఓటువేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో విశ్వనాథరావుపేట వార్డు సభ్యురాలు చిలక భారతి, పద్మ, మైనార్టీ నాయకులు షమీవుల్లా, రాము, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : సిఎం జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమంతో వైసిపికి విశేష స్పందన లభిస్తుందని ఆత్మకూరు రూరల్ జెసిఎస్ కోఆర్డినేటర్ వల్లభనేని రాజేంద్ర నాయుడు అన్నారు. శనివారం మండలంలోని కరటంపాడు గ్రామంలో నాయకులు కార్యకర్తలతో కలిసి ఆయన ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు అందజేశారు. సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ 13వ తేదీ జరగనున్న ఎన్నికలలో వైసిపి అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డిని ఎంపి అభ్యర్థి విజయసాయి రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను అభ్యర్థిం చారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైసిపిని మళ్లీ అధికారంలోకి తీసుకురావాలన్నారు.

టిడిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-కావలి : మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలైఖ్య, 30వ వార్డ్ ఇన్‌ఛార్జి గాదంసెట్టి వేణుగోపాల్, స్థానిక నేతలతో కలిసి శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తన తండ్రి రూపొందించిన లోకల్ మేనిఫెస్టో, పార్టీ అధినేత రూపొందించిన సూపర్‌సిక్స్ పథకాలను వివరిస్తూ సంహితా రెడ్డి ఓటు వేయాలని అభ్యర్థించారు. ప్రతి ఇంటా తమ పట్ల ఎంతో అభిమానం చూపుతున్నారని మీ గెలుపు బాధ్యత తమది అంటూ అభయం ఇస్తున్నారని హర్షంవ్యక్తం చేశారు. తమ గెలుపును పట్టణ, నియోజకవర్గ ప్రజలు ఎప్పుడో రూఢీ చేశారని కానీ తమ ప్రయత్నమంతా భారీ మెజారిటీ పైనే అని స్పష్టం చేశారు. రాష్టంలో ఏపార్టీ వారైనా ఎక్కడా ప్రకటించని విధంగా తన తండ్రి లోకల్ మేనిఫెస్టోను ప్రకటించి ఎన్నికలకు ముందే ప్రజల మెప్పు పొందినట్లు స్పష్టంచేశారు. ఎన్నికల తర్వాత హామీ ఇచ్చిన మేరకు ప్రతి సమస్య పరిష్కారానికి నిర్దిష్ట కాల పరిమితితో కృషి చేస్తామన్నారు. ప్రచారంలో కావలి ప్రజలు చూపుతున్న ఆదరణపై హర్షం వ్యక్తం చేశారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలో ఎండలు తీవ్రత ఎక్కువగా ఉండడంతో ప్రజలు ఉదయం 6గంటలకు పనులకు వెళ్లి 10 గంటలు లోపు ఇళ్లు చేరుకుంటు న్నారు. అనంతరం తాటాకు పందిళ్ల కింద పొగాకు గ్రేడింగ్లకు వెళ న్నారు. టిడిపి నాయకులు పల్లవోలులో ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశానికి ఉదయం 8 గంటలకే చేరుకొని పనులు చేస్తున్న వారికి మజ్జిగ ప్యాకెట్లు అందజేసి దాహార్తిని తీర్చి, కరపత్రాలు అందజేసి వినూత్నంగా ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గం, మండలాలు, గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ఆత్మకూరు ఎంఎల్ఎ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి, ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిలించాలని కోరారు. కార్యక్రమంలో తిక్కవరం టిడిపి నాయకులు బోయపాటి రమేష్, మాడుపూరు చంద్రబాబు నాయుడు, శ్రీనివాసులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : మండలంలోని గంగపట్నం గ్రామంలో టిడిపి నాయకులు ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తమ ఓటును సైకిల్ గుర్తుపై వేసి ఎంఎల్ఎగా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని, ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రవేశ పట్టిన సూపర్ సిక్స్ పథకాల వలన ప్రజలలో మిశ్రమ స్పందన వస్తుందన్నారు. యువత భవిష్యత్తుకు టిడిపి ప్రభుత్వం రావాలన్నారు. వైసిపి ప్రభుత్వంతో రాష్ట్ర ప్రజలు విసిగి పోయన్నారు. టిడిపి ప్రబుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కొండూరు సుధాకర్ రెడ్డి, గుండాల కృష్ణారెడ్డి, కొండూరు వెంకట రమణారెడ్డి, కంసాని గోపి, బొద్దుకూరు సుధీర్, మరుబోయిన జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.

హైవేపై పెరిగిన మామిడి దుకాణాలు

- ప్రతేడాది ఒకరిద్దరు మృత్యువాత

- చోద్యం చూస్తున్న హైవే అథారిటీ పోలీసులు

ప్రజాశక్తి-ఉలవపాడు

ఉలవపాడు పేరు వినగానే మొదటిగా గుర్తొచ్చేది ఉలవపాడు మామిడి పండ్లు అందులోనూ బంగినపల్లి... సీజన్ మొదలుకాని కాక ముందే ఉలవపాడు దక్షిణ బైపాస్ మొదలు వీరేపల్లి టవర్ వరకు జాతీయ రహదారిపై ఇరువైపులా వందలాది మామిడిపళ్ల దుకాణాలు నెలకొన్నాయి. ఈ ఏడాది ఆలస్యంగా సీజన్ రావడం దుకాణదారులు పక్క జిల్లాలకు చెందిన మామిడిపళ్లను దిగుమతి చేసి ఉలవపాడు మామిడిపళ్ళుగా క్రయవిక్రయాలు చేస్తూ మామిడి పండ్లను అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. ఉలవపాడు మండల పరిధిలోని తోటలోని కాయలను కొనుగోలు చేసి కాయలపై స్ప్రే చేసి దుకాణాలలో పండు కాయలను మామిడి ప్రియులకు ,వాహన చోదలకు అమ్ముతూ ఉంటారు. ఈ మామావిళ్ళదుకాణాలు జాతీయ రహదారి పక్కనే ఏర్పాటు చేయడం అనుమతులు లేకుండా విద్యుత్తును వాడటం జరుగుతుంది. గత ఏడాది మామిడి పళ్ళ దుకాణాల్లో విపరీతమైన లాభాలు రావడంతో ఒకరిని చూసి ఒకరు పోటీపడి గత ఏడాది కంటే ఎక్కువ శాతం మామిడి దుకాణాలు ఏర్పడ్డాయి. పగలు, రాత్రులు సైతం దుకాణాలలో క్రయవిక్రయాలు జరుగుతూ ఉంటాయి. జాతీయ రహదారి పక్కనే కార్లు, టూరిస్ట్ బస్సులు, ఆర్టీసీ బస్సులు,లారీలు, ద్విచక్ర వాహన చోదకులు రోడ్డు మీదే వాహనాలను ఆపటం కాయలు కొనుగోలుకు అటు ఇటు తిరుగుతూ మామిడి పండ్లను కొనుక్కుంటూ ఉంటారు. ఈ క్రమంలో జాతీయ రహదారిపై అటు ఇటు తిరుగుతూ ఉండటం కార్లు, లారీలు మితిమీరిన వేగంతో సైతం వెళ్ళటం అదుపుతప్పి దుకాణాల మీదకు రావడం దుకాణదారులు మత్యువాత పడ్డ సంఘటనలు పాఠకులకు విదితమే. గత ఏడాది ఇదే సీజన్లో పండ్లు దుకాణదారుడు అటువైపుగా జాతీయ రహదారి దాటుతున్న సమయంలో లారీ ఢీకొనడంతో ఉలవపాడుకు చెందిన యువకుడు గంగాధర్ మత్యువాత పడి చనిపోయిన సంఘటన తెలిసిందే. అలాగే రాజుపాలెం సమీపంలో లారీ దుకాణంలో దూసుకో వెళ్లడం దుకాణదారుడు మతి చెందాడు. అదే క్రమంలో శుక్రవారం ఉదయం పండు మామిళ్ల దుకాణదారు పై అదుపుతప్పి లారీ దూసుకెళ్లిన సంఘటనలో మహిళ మత్యువాత పడి చనిపోవడం జరిగింది. హైవే అథారిటీ వారు మామిడి పండ్ల దుకాణాలు పెట్టవద్దని ఎంత చెప్పినా పట్టించుకోకుండా దుకాణం ఏర్పాటు చేసి యధావిధిగా వ్యాపారాలు చేస్తూ ఉండటం.. పోలీసులు మాట సైతం లెక్కచేయకుండా రోడ్డు మార్జిన్ లపై వాహనాలను ఆపి మామిడి పండ్లు కొనుగోలు చేయటం ఈ ప్రమాదాలు జరుగుతున్న అంటూ పలువురు ప్రజలు అంటున్నారు.

ప్రమాదానికి గురైన ప్రాంతం (ఫైల్)



వైసిపిలో చేరికలు

ప్రజాశక్తి-ఉదయగిరి

దుత్తలూరు మండలంలోని కొత్తపేట ఎస్‌సి కాలనీకి చెందిన 40 కుటుంబాలు శనివారం యువనేత మేకపాటి అభినవ్ రెడ్డి సమక్షంలో వైసిపి మండల కన్వీనర్ దొంతిరెడ్డి వాసుదేవ రెడ్డి ఆధ్వర్యంలో వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా అభినవ్ రెడ్డి వారికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికీ తగిన ప్రాధన్యత కల్పిస్తామని తెలిపారు. ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి, ఎంపి అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డిలకు ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎల్ పి మాలకొండ రెడ్డి, మురళీ, కండ్లగుంట వెంకట రెడ్డి, కృష్ణారెడ్డి, అన్నంరెడ్డి వేంకటేశ్వర రెడ్డి, పెద వెంగయ్య, కొత్తపేట నాయకులు మర్రి జాను, నాగోతు గోవింద్, నరసింహారావు, తిరుపాలు నాయుడు, చిన్నా, కాకర్ల సురేష్ పాల్గొన్నారు.

మహిళలకు ఉచిత ప్రయాణం

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

టిడిపి అధికారంలోకి రాగానే నారా చంద్రబాబు నాయుడు మహిళలకు పెద్దపీట వేశారని, వారికి భద్రతతో పాటు గౌరవం పెంచేలా సంక్షేమ పథకాలు అందించడంతోపాటు ఉచితంగా బస్సు సౌకర్యం కల్పిస్తారని నెల్లూరు నగర తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ పొంగూరు నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి, పేర్కొన్నారు. 51,53, డివిజన్లలో శనివారం నారాయణ సోదరి వల్లి,తో కలిసి ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు, ప్రతి గడపకు వెళ్లి బాబు ష్యూరిటీ ,భవిష్యత్తు గ్యారెంటీ ,సూపర్ సిక్స్ పథకాలను తెలియజేశారు, నెల్లూరును ఒక స్మార్ట్ సిటీగా చేసి ప్రజాసేవ చేసేందుకు,

ప్రచారం చేస్తున్న నారాయణ సతీమణి రమాదేవి

వి,పి,ఆర్, నారాయణ ఈ సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని మే 13న జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి, మంచి మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం రమాదేవి మీడియాతో మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు విడుదల చేసిన మేనిఫెస్టో అద్భుతంగా ఉందని, ఆయన ముఖ్యమంత్రి అయిన వెంటనే తొలి సంతకం మెగా డీఎస్సీపై చేస్తారన్నారు..రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకొచ్చి, యువతకు 20 లక్షల ఉపాధి అవకాశాలు, ఉద్యోగం వచ్చేవరకు నెలకు 3000 రూపాయల నిరుద్యోగ భృతిని అందిస్తారని, రెండో సంతకం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుచేసి, ప్రభుత్వ భూములు ప్రజల ఆస్తులకు ఒక భరోసాను అందజేస్తారన్నారు.డ్రైవర్లు కార్మికులకు సాధికారక సంస్థ ఏర్పాటు చేసి అన్ని వర్గాల వారికి ప్రమాద బీమా హెల్త్ ఇన్సూరెన్స్ అందిస్తారన్నారు. ఆటో టాక్సీ టిప్పర్, లైసెన్స్ కలిగిన డ్రైవర్లకు సంవత్సరానికి 15000 ఆర్థిక సాయం, జీవో 21 రద్దు చేసి ఫైన్ లా భారం తగ్గింపు, వాహనాలపై పెంచిన గ్రీన్ టాక్స్ తగ్గింపు, డ్రైవర్లకు కార్మిక సంఘాలకు భవన కార్మికులకు సామాన్య ప్రజలకు చంద్రన్న బీమా వర్తింపజేసి,సహజ మరణానికి ఐదు లక్షలు, ప్రమాదపు శాత్తుమరణిస్తే 10 లక్షల రూపాయలు అందిస్తారన్నారు. నగరంలో స్థలాలు ఇల్లు లేని పేద వారందరికీ, రెండు సెంట్లు భూమిని అందించి, అంతేకాకుండా స్థలాలు ఎవరికైతే ఉన్నాయో వారందరికీ కూడా అందమైన ఇళ్లను నిర్మించి ఇస్తామన్నారు. రానున్న ప్రభుత్వంలో బలమైన ప్రాతినిధ్యం ఉండేలా, ఎంపిగా వీ.పీ.ఆర్‌ని, ఎమ్మెల్యేగా నారాయణను మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో, సైకిల్ గుర్తుకు ఓటు వేసి, భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.

నిర్మానుష్యంగా ఉన్న రోడ్లు

వామ్మో..ఎండలు..!

ప్రజాశక్తి-వెంకటాచలం: మండలంలోని పలు గ్రామాల్లో భానుడి ప్రతాపంతో ప్రజలు అల్లాడుతున్నారు.ఉక్కపోత రాతెస్తుంది.భానుడి భగభగలతో మండలంలోని పలు ప్రాంతాల్లో నిప్పుల కొలిమిలా మారుతున్నాయి. మధ్యాహ్నం సమయాల్లో ఇళ్లకే పరిమితం అవుతున్న ప్రజలు,బయటికి రావాలంటే భయపడుతున్నారు. సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతుండడంతో జనాలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. అధిక ఉష్ణోగ్రతలతో జనం అల్లాడిపోతున్నారు.సాయంత్రం 6:00 గంటలు అవుతున్న భానుడి ప్రతాపం తగ్గకపోవడంతో చిన్నపిల్లలు ఉక్కపూత ఉష్ణోగ్రత తీవ్రత వల్ల ఇబ్బంది పడుతున్నారు. అధిక ఉష్ణోగ్రతల వల్ల ప్రజలు బయటకు రాలేని పరిస్థితి,ఎక్కువ ఉష్ణోగ్రతలు, ఉండడంతో మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

పార్టీలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం

వైసిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-లింగసముద్రం: లింగసముద్రం పంచాయతీలో శనివారం వైసిపి ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది.ఈ ప్రచారంలో కందుకూరుకు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ కి, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి విజయసాయి రెడ్డికి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గడపగడపకు తిరుగుతూ ప్రజల కోరడం జరిగింది.కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పులి రాఘవులు, మండల కన్వీనర్ పిచ్చపాటి తిరుపతి రెడ్డి, పోతులూరయ్య, సచివాలయ కన్వీనర్ మట్టె మాల్యాద్రి, మైల కేశవరావు, ఉమ్మడిశెట్టి సుబ్బారావు, మాచపల్లి మాల్యాద్రి,కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

కృష్ణపట్నం పోర్టుకు ప్రతిష్టాత్మకమైన అవార్డు

సిఇఒ జిజేరావు హర్షం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

అదాని కష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ (ఎకేపీఎల్)కు అత్యంత ప్రతిష్టాత్మక అవార్డు దక్కింది. 16వ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్ (సిఐఐ) సదరన్ రీజియన్ 5ఎస్ ప్రాసెస్ మెచ్యూరిటీ ఎక్సలెన్స్ అవార్డు శనివారం చెన్నయ్‌లో (2023-24) అందుకుంది ఎంపికచేసిన పరిశ్ర మలకు అవార్డులను అందజేసేందుకు చెన్నయ్‌లో సిఐఐ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇహెచ్ఎస్ ఏజిఎం వేణు గోపాల రెడ్డితో పాటు మధుసూధన్, నాగార్జున, రేవతిలు ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆదాని కష్ణపట్నం పోర్టు సీఈఓ జిజె రావు మాట్లాడుతూ వ్యర్థాలను తగ్గించడం, సామర్థ్యాన్ని పెంచడం ద్వారా ఉత్పాదక

అవార్డు అందుకుంటున్న దృశ్యం

వ్యవస్థను రూపొందించడానికి, నిర్వహించడానికి ఐదు దశల పద్ధతిని విజయవంతంగా ఆదాని కృష్ణపట్నం పోర్టు అమలు చేశారన్నారు.. అదాని కృష్ణపట్నం పోర్టుకు ఈ అవార్డు లభించడం హర్షనీయమని పేర్కొన్నా రు. భద్రత విషయంలో గతంలో కూడా ఆదాని కృష్ణప ట్నం పోర్టుకు సిఐఐ అవార్డు లభించిన విషయాన్ని ఈ సందర్భ ంగా ఆయన గుర్తు చేశారు. ఈ అవార్డుతో అదాని కృష్ణపట్నం పోర్టు పర్యావరణ పరిరక్షణ భద్రతకు పెద్దపీట వేస్తుందన్న విషయం రుజువైందని తెలిపారు. అవార్డు రావడం పట్ల భద్రతపై ఆదాని కృష్ణపట్నం పోర్టు బాధ్యత మరింతగా పెరిగిందని తెలిపారు. ఆదాని కృష్ణపట్నం పోర్టు కు ప్రతిస్టాత్మక అవార్డు ద క్కేందుకు చిత్తశుద్ధితో కృషి చేసిన సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.


ప్రచారం చేస్తున్న కోసూరు

'కోసూరు' ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ముత్తుకూరు మండలంలో శనివారం సర్వేపల్లి నియోజకవర్గం స్వతంత్ర అభ్యర్థి కోసూరు నారాయణ గౌడ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ గౌడ్ మాట్లాడుతూ తనను గెలిపిస్తే సర్వేపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు. నియోజకవర్గం అభివృద్ధి కోసం టీడీపీ, వైసీపీలు చేసిందేమి లేదని ఆయన విమర్శించారు. ప్రస్తుత ఈ అసమర్ధ వైకాపా ప్రభుత్వం సంపద సృష్టించలేకపోయిందని విమర్శించారు. ఈ ఐదేళ్ల నియోజకవర్గంలో కేవలం అరాచకం, విధ్వంస పాలన సాగిందని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ అరాచక పాలనపై ప్రజలు విసిగి వేసారిపోయారని చెప్పారు. ఈ నేపథ్యంలో వైసీపీ, టీడీపీని చిత్తుచిత్తుగా ఓడించి తనను అత్యంత భారీ మెజారిటీతో తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

ఇంటూరి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-లింగసముద్రం:గంగపాలెం పంచాయతీల్లో శనివారం ఎన్నికల ప్రచారంలో నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు వేము ల గోపాలరావు ఆధ్వర్యంలో నాగేశ్వరరావుకు గంగపాలెం టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు.

మాట్లాడుతున్న ఇంటూరి

తిమ్మారెడ్డి పాలెం చెరువుని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి, సోమశిల నుంచి నీళ్లు తెప్పిస్తే చెరువు ఆయకట్టు పరిధిలోని గంగపాలెం రైతుల కష్టాలు తీరుతాయి. రాబోయే ప్రభుత్వంలో మొదటగా ఈ పని పూర్తి చేస్తానన్నారు.ఇవన్నీ నెరవేరాలంటే రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై రెండు ఓట్లు వేసి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, తనను గెలిపించాలని కోరారు.

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు తెలుగుదేశం పార్టీలోకి అధికారపార్టీ నుంచి వలసల కొనసాగుతున్నాయి. వెసిపి శ్రేణులు తెలుగుదేశం పార్టీ చెంతకు చేరుతున్నారు. రోజురోజుకీ పెరుగుతున్న వలస లతో ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో టిడిపి మరింత బలంగా మారింది. కందుకూరు పట్టణం, వలేటివారి పాలెం, చాకిచెర్ల నుంచి భారీగా చేరారు.

FORMAT C-1

DECLARATION ABOUT CRIMINAL CASES

As per the judgement dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and Address of Candidate : **Kakarla Suresh Babu,** D.No.7-42, 2nd Floor, MSR Lorry Office Building, Tirumala Nagar, Vinjamuru, SPSR Nellore District, Pin Code: 524228.

Name of the Political Party : **TELUGU DESAM PARTY (TDP)**

Name of the Election : **ANDHRA PRADESH General Elections 2024**

Name of the Constituency : **123-Udayagiri Assembly Consistency**

I, **Kakarla Suresh Babu,** a candidate for the above mention election, declare for public information the following details above my criminal antecedents.

(A) Pending Criminal Cases

Sl.No.	Name of the P.S	Cr.No.& Section of Law	Date of FIR	Present Status of case
1.	Jaladanki P.S	FIR.No.30/2024 U/S171-H, 188, 283, 341 IPC, 32 PA -1861	02/04/2024	Pending

(B) Details about case of conviction for criminal offences.

Sl.No.	Name of the Court & date(s) of order (s)	Description of offences (s) & punishment imposed	Maximum Punishment imposed
-NA-	-NA-	-NA-	-NA-

Sd./- **(KAKARLA SURESH BABU)**
MLA CONTESTING CANDIDATE
123- UDAYAGIRI AC (AP)

సన్మానిస్తున్న దృశ్యం

నల్లపురెడ్డి చేసిన అభివృద్ధి తెలుసు..

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు నియోజకవర్గం నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి చేసిన అభివృద్ధి ప్రజలకు తెలుసునని, టీడీపీ కావాలని తమపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని కోవూరు నియోజకవర్గం యువజన అధ్యక్షులు నల్లపరెడ్డి రజిత్ కుమార్ రెడ్డి అన్నారు. వడ్డిపాలెం లో శనివారం జరిగిన ఎన్నికల ప్రచారం లో మాట్లాడారు. ఎన్నికల సమయం లో టీడీపీ అభ్యర్థి లు కావాలని బురద చల్లుతున్నారన్నారు. వైసిపి ప్రభుత్వం లోజరిగిన మేలు ఏ ప్రభుత్వం లో జరగలేదన్నారు.తండ్రి ప్రసన్న కుమార్ రెడ్డి గెలుపునకు అదేవిదంగా ఎంపి అభ్యర్థి విజయసాయి రెడ్డి విజయం కోసం ప్రచారం చేశారు. కార్యక్రమంలో పచ్చిపాల రాధయ్య, తురక భాస్కర్, సాయి యశ్వంత్ రెడ్డి, బెల్లంకొండ విజయ్ తదితరులు ఉన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-కందుకూరు

13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో నెల్లూరు పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నెల్లూరు మాజీ కలెక్టర్ కొప్పోలు రాజు మీ ముందుకు వస్తున్నాడని, ఆయనను అఖండ మెజారిటీతో గెలిపించి పార్లమెంటుకు పంపించాల్సిన బాధ్యత కందుకూరు ప్రజలపై ఉందని కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కందుకూరు అసెంబ్లీ రూరల్ గ్రామాల్లో విస్తృతంగా పరిశీలన చేశారు. ఓవూరు, పలుకూరు ఎస్‌సి, ఎస్‌టి కాలనీలలో, కందుకూరు ముస్లిం నివసిస్తున్న ప్రాంతాలలో శ్రీపతి ప్రకాశం బృందం పర్యటించి కాంగ్రెస్ ఓట్లు వేయాలని ఇంటింటి ప్రచారం చేసి కరపత్రాలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా శ్రీపతి ప్రకాశం మాట్లాడుతూ పేద ప్రజల నాడి తెలుసుకున్న వారి భవిష్యత్తును మార్చిన గొప్ప వ్యక్తి కొప్పుల రాజు అని అలాంటి వ్యక్తి పార్లమెంటుకు వెళ్తే యావత్తు నెల్లూరు పార్లమెంటు మొత్తం సస్యశ్యామలం అవుతుందని కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే రాహుల్ గాంధీ ప్రధాని అవుతాడని రాహుల్ గాంధీకి అత్యంత సన్నిహితుడు కొప్పులు రాజు అని త్వరితగతిన రామాయపట్నం పోర్టు పూర్తి చేసి అనేక వేల మంది యువతకు ఉద్యోగాల అవకాశాలు కల్పిస్తాడని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను తీవ్రంగా మోసం చేశారని కావున కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి కొప్పుల రాజును పార్లమెంటుకు,గౌస్ మొయిద్దీన్ కందుకూరు అసెంబ్లీ కి పంపిస్తే పేదలకు కష్టాల్లో తమవంతు పాలు పంచుకుంటారని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ప్రత్యేక హెూదా మొదటి సంతకం రాహుల్ గాంధీ చేస్తాడని ఇప్పటికే ప్రకటించారని ఈ సందర్భంగా శ్రీపతి గుర్తు చేశారు. ఈ ప్రచారంలో రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు దండేల కృష్ణ ,డిసిసి ఉపాధ్యక్షులు పయనం మధు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేవరపల్లి శ్రీనివాసరావు, యువజన కాంగ్రెస్ నాయకులు ఎస్కే రసూల్, మోహన్, వర్మ తదితరులు పాల్గొన్నారు.

బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

వైసిపి బైక్ ర్యాలీ

ప్రజాశక్తి-కొండాపురం

వైసీపీ యువ నాయకుడు అభినవరెడ్డి బైక్ ర్యాలీ శనివారం ఆది మూర్తి పురం నుండి కొండాపురం మండల కేంద్రం నాలుగు కోడలు సెంటర్ వరకు ప్రత్యేకమైన నిర్వహించారు ఈ సందర్భంగా అభినందన రెడ్డి మాట్లాడుతూ 13వ తేదీ జరగనున్న ఎన్నికల్లో ఉదయగిరి అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డిని నెల్లూరు ఎంపీ అభ్యర్థి సాయి రెడ్డిని గెలిపించాలని అన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ రవీంద్ర, గొడవలు సొసైటీ అధ్యక్షుడు కర్తమ్ శ్రీనివాసులురెడ్డి , మాజీ మండల కన్వీనర్ సింగిల్ రాజేంద్రప్రసాద్, మేడం బలరామిరెడ్డి, వేమిరెడ్డి మల్లికార్జునరెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ నరసింహులు, మండల యువ నాయకులు ఉన్నం నవీన్, దయాకర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, ప్రసాద్ పాల్గొన్నారు.

దర్జాగా..కబ్జా..!

- రూ.50 లక్షల విలువైన భూమి ఆక్రమణ
- ప్రశ్నించిన అధికారులపై బెదిరింపులు

ప్రజాశక్తి-కావలి

అడిగేది ఎవరు .. అంతా మా ఇష్టం .. అంటూ కొందరు బడానేతలు రాజకీయ అండతో భూ ఆక్రమణలకు బరి తెగిస్తున్నారు. ఖాళీ స్థలం కనిపిస్తే చాలు దర్జాగా ఆక్రమణలకు పాల్పడుతున్నారు. ప్రశ్నించిన అధికారులను సైతం బెదిరింపులకు గురి చేస్తున్నారు. ఇదే తంతు కావలి పట్టణం నడిబొడ్డున ఉన్న పుల్లారెడ్డి నగర్‌లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. కావలి పట్టణం పుల్లారెడ్డి నగర్ లోని పాపిరెడ్డికుంట చెరువు 110 ఎకరాలకు పైగా విస్తరించి ఉంది. ఈ చెరువు నీటిని ఆధారంగా చేసుకుని 150 ఎకరాలలో రైతులు ఆయకట్టును సాగు చేసుకుంటున్నారు. వేసవికాలం కావడంతో చెరువు పడమర వైపున భూమి ఎండిపోయింది. ఎండిపోయి ఖాళీగా ఉన్న భూమిపై కబ్జాదారుల కన్ను పడింది. ఇంకేముంది భూమి విలువ, అధికారుల చర్యలను అంచనా వేసిన కబ్జాదారులు ఈ సమయంలో తమకేమీ కాదంటూ రాజకీయ అండతో అక్రమ నిర్మాణానికి తెగబడ్డారు. చెరువు పడమర వైపున ఎండిపోయి ఖాళీగా ఉన్న భూమిలో తమకు అవసరమైన 30 అంకణాలకు పైగానే భూమిని ఆక్రమించి అక్రమ నిర్మాణాలను చేపట్టారు. ఆక్రమించిన భూమి విలువ దాదాపు రూ.50 లక్షలకు పైగానే ఉంటుందని స్థానికులు అంచనా వేసారు. సంబంధిత అధికారులందరూ ఎన్నికల విధులలో హడావిడిగా ఉండడం తో ఇదే అదునుగా భావించిన ఆక్రమణ దారులు చెరువు భూమిలోభూమి పూజచేసి అక్రమ నిర్మాణాన్ని ప్రారంభిం చారు. పురపాలంక సంఘం పరిధిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టాలన్నా పట్టణ ప్రణాళికా విభాగం అధికారుల అనుమతి తప్పనిసరి. అయితే భూమిని కాజేయాలన్న ఆత్రుతతో ఉన్న ఆక్రమణదారులకు ఇవేమీ కనిపించలేదు. ఎవరి అనుమతులు లేకుండానే చెరువు భూమిలో గుంటలు తీసి పిల్లర్లను కూడా నిర్మించారు. ఈ ఆక్రమణల తీరుపై మున్సిపల్, జలవనరుల శాఖ అధికారులకు ఫిర్యాదులు అందా యి. స్పందించిన అధికారులు వెంటనే సంఘటనా స్థలం వద్దకు వెళ్లి అక్రమ నిర్మాణాలను నిలుపుదల చేయించారు. అక్రమ నిర్మాణాలను తాత్కాలికంగా నిలిపి వేయడమే కాకుండా ఇలాంటి సంఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా సంబంధిత

పుల్లారెడ్డినగర్‌లో అక్రమ నిర్మాణాన్ని పరిశీలిస్తున్న ఇరిగేషన్ ఎఇ కిరణ్ కుమార్

ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. బెదిరింపులకు పాల్పడుతున్నారు.

జల వనరుల శాఖ ఎఇఇ జె కిరణ్ కుమార్ వివరణ కోరగా కావలి పట్టణంలోని పాపిరెడ్డికుంట చెరువు భూమి ఆక్రమణలపై తనకు ఫిర్యాదులు వచ్చాయి. అయితే తాను ఎన్నికల విధులలో హడావుడిగా ఉన్నాను. అయినప్పటికీ శుక్రవారం ఆక్రమణలకు గురైన పాపిరెడ్డికుంట చెరువు వద్దకు వెళ్లి చూడగా ఆక్రమణదారులు నిర్మాణాలను కూడా ప్రారంభించి ఉన్నారు. ఇది చెరువు పోరంబోకు స్థలం.. దీనిలో నిర్మాణాలు చేయకూడదని, వెంటనే పనులు నిలుపుదల చేయాలని ఆక్రమణదారులకు చెప్పగా వారు తనపైనే బెదిరింపులకు పాల్పడుతున్నట్లు ఆ అధికారి ఆందోళన చెందారు. నీకు చేతనైతే పట్టణంలో ఇలాంటివి చాలా ఉన్నాయి.. ముందు అవన్నీ తొలగించండి.. ఆ తర్వాత ఇక్కడికి వస్తే తాను కూడా ఈ నిర్మాణాన్ని ఆపుతానంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారు.

వలంటీర్ వ్యవస్థపై దుష్ప్రచారం

ప్రజాశక్తి-అనంతసాగరం

స్థానిక మండల కేంద్రంలో వలంటీర్లతో పెన్షన్ పంపిణీ చేయనీయకుండా చేసిన నిమ్మగడ్డ రమేష్, చంద్రబాబు నాయుడు ఇద్దరు కలిసి అవ్వా తాతలకు ఇంటివద్దకే తెచ్చి ఇస్తున్న వలంటీర్ వ్యవస్థపై విషం చిమ్మడంతో స్థానిక మండల సీనియర్ వైసిపి నాయకులు బత్రేడ్డి జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా పాల్గొన్న పెన్షన్ దారులకు మద్దతుగా బాబు రాక్షస ఆనందానికి పరాకాష్ట అని తెలిపారు. వృద్ధులకు వికలాంగులకు ఇళ్ల వద్దకు వచ్చి పెన్షన్ ఇవ్వడం చాలా సంతోషంగా ఉండేదని, ప్రస్తుతం పెన్షన్ కోసం పడిగాపులు పడాల్సి వస్తుందని, సచివాలయాల చుట్టూ బ్యాంకుల చుట్టూ తిరగలేక, ఎండ తీవ్రతను తట్టుకోలేక పడుకున్నామని పెన్షన్‌దారులు వాపోయారు. జగనన్న పెన్షనే కావాలని బాబు ష్యూరిటీ వద్దే వద్దని, వలంటీర్ వ్యవస్థ ద్వారా పెన్షన్లను తిరిగి పునరుద్ధరించాలని కోరారు. చంద్రబాబు కుటీల రాజకీయాన్ని ఎండగడుతూ మళ్లీ మేకపాటి విక్రమ్‌రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు.

కాకర్ల రుక్మిణి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-సీతారామపురం

ప్రచారం నిర్వహిస్తున్న కాకర్ల సురేష్ సతీమణి రుక్మిణి

ఉదయగిరి నియోజకవర్గ టిడిపి ఉమ్మడి ఎంఎల్‌ఎ అభ్యర్థి కాకర్ల సురేష్‌కు ఎంఎల్‌ఎగా ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రజలను కాకర్ల వెంకట్ సతీమణి కాకర్ల రుక్మిణి కోరారు. సోమవారం సీతారామపురం మండలంలోని నెమలిదిన్నె పంచాయతీ పరిధిలోని సోంపల్లి, నెమలిదిన్నె, గంగవరం గ్రామాల్లో టిడిపి అభ్యర్థుల విజయం కోసం సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ విస్తృత ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని, ఇప్పటికే కాకర్ల ట్రస్ట్ ద్వారా నియోజకవర్గంలోని ప్రతి పేద బడుగు బలహీన వర్గాలకు చేయూతని అందిస్తూ అనేక సేవా కార్యక్రమాలు కార్యక్రమాలను కాకర్ల సురేష్ నిర్వహించారని ఎంఎల్‌ఎ అయిన తర్వాత ట్రస్ట్ ద్వారానే కాక ప్రభుత్వం ద్వారా ఉదయగిరిలోని ప్రజలందరిని మరింతగా ఆదుకుని అభివృద్ధి చేస్తాడన్నారు. ఉమ్మడి టిడిపి ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎంఎల్‌ఎఅభ్యర్థి కాకర్ల సురేష్‌లు అభివృద్ధికి, ప్రజాసేవకు బ్రాండ్ అంబాసిడర్ లాంటి వారు అని, అటువంటి వారిని ఎన్నుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ప్రచారానికి గ్రామాల్లో తిరుగుతుంటే ప్రజల నుండి అపూర్వ స్పందన వస్తుందని టిడిపి అభ్యర్థుల విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మే 13వ తేదీ జరగబోయే ఎన్నికలలో సైకిల్ గుర్తుపై ఓటు వేసి టిడిపి ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎంఎల్‌ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి కలివెల జ్యోతి, ఉమ్మడి కోటమి నాయకులు నేలటూరి జాషువా, ఆలూరు రవీంద్ర సింగాల వెంకటసుబ్బయ్య, పాలిశెట్టి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఆదరణ కేంద్రంలో అన్నదానం

ప్రజాశక్తి-బిట్రగుంట

కావలి దేవరకొండ రాజేష్, రాకేష్ తల్లి దేవరకొండ కుమారి ప్రథమ వర్థంతి సందర్భంగా శనివారం వారి కుటుంబ సభ్యులు భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రంలోనూ, హైవేపై పేదలకు, అనాథలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించి పండ్లు, స్వీట్స్ అందజేశారు. కార్యక్రమంలో సమీవుల్లా పాల్గొని మాట్లాడుతూ దేవరకొండ కుమారి వారి కుటుంబ సభ్యులు ఇంకా చాలా మంచి కార్యక్రమాలు చేయాలని అనాథలను గుర్తించి వారికి మంచి భోజనాన్ని అందించినందుకు వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆధార్ కేంద్రం డైరెక్టర్ డాక్టర్ కట్టిపల్లి సింహాద్రి భవనీయులు దేవరకొండ కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఆదరణ కేంద్ర డైరెక్టర్ డాక్టర్ కట్టిపల్లి సింహాద్రి, కట్టిపల్లి భవాని, దేవరకొండ వరుణ్, ఖలీల్ అబ్దుల్, తదితరులు పాల్గొన్నారు.

రెపరెపలాడిన ఎర్రజెండా..

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా ఎర్రజెండా రెపరెపలాడింది. సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో మేడే సంబరాలు నిర్వహించుకొనేందుకు కేంద్ర ఎన్నికల సంఘం అనుమతులు తీసుకోని కార్మిక దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ క్రమంలో సిపిఎం, సిఐటియు సంయుక్త ఆధ్వర్యంలో నగరంలో ఘనంగా 'మే' డే కార్యక్రమాలు నిర్వహించారు. నగరంలోని ప్రధాన కూడళ్ల వల్ల సిఐటియు జెండాలను ఆవిష్కరించడంతోపాటు దక్షణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నేత పుచ్చల పల్లి సుందరయ్య జన్మదినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. మజ్జిగ చలివేంద్రలు ప్రారంభోత్సవం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం నగరంలో నిర్వహించిన కార్మికుల మహాప్రదర్శనకు రాష్ట్ర నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సైతం హాజరయ్యారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎర్రటి ఎండను సైతం లెక్కచేయకుండా పార్టీల నాయకులు తమ ప్రచార కార్యక్రమాల్లో బిజీబిజీగా తిరుగుతున్నారు. ఈ క్రమంలో సిపిఎం ప్రతి నిత్యం నగర నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ కేంద్రాల్లో పర్యటిస్తూ తాము చేసిన పోరాటాలు, ఉద్యమాలు, పరిష్కారమైన సమస్యలను ప్రజలకు వివరించి ఓట్లను అభ్యర్థిస్తున్నారు. ఇక టిడిపి, జనసేన, వైసిపి నాయకులు పోటీ పడి మరి ఒక పార్టీ నుంచి మరో పార్టీకి కార్యకర్తలకు పార్టీ కండువాలు కప్పుతూ ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో నువ్వా.. నేనా.. అంటూ పాల్గొంటున్నారు. ఈ క్రమంలో టిడిపి నాయకులు, మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ నాయకులు పవన్ కళ్యాణ్‌లు ఇరువురు నగర పర్యటనకు విచ్చేసి ఆయా పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపారు. తాము అధికారంలోకి వస్తే పేద, మధ్య తరగతి భూములు దోపిడీ చేయడానికి జగన్ తీసుకొచ్చిన చట్టాన్ని రద్దు చేస్తూ తాను రెండో సంతకం పెడతానని టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ప్రకటించారు. స్థానిక కెవిఆర్ పెట్రోల్ బంకు నుంచి నర్తకి సెంటర్ వరకు రోడ్ షో నిర్వహించి అనంతరం భారీ బహిరంగ సభలో చంద్ర బాబునాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మాట్లాడారు. చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఈ నెల 13న జరిగే ఎన్నికలు తెలుగు జాతికి, అవినీతి పరుడుకి జరిగే ఎన్నికలన్నారు. ఇటీవల జగన్ తీసుకొచ్చిన భూ చట్టం ప్రజల ఆగ్రహానికి గురవుతుందన్నారు. తాతలు, ముత్తాలు భూములిస్తే ఆ రికార్డులు జగన్ వద్ద పెట్టుకొని ఆక్రమణ చేయడానికి సిద్ధమయ్యారన్నారు. తాను అధికారంలోకి వచ్చిన వెంటనే తొలి సంతకం డిఎస్‌సి పై పెడితే, రెండో సంతకం జగన్ తీసుకొచ్చిన భూచట్టాన్ని రద్దు చేయడానికేనన్నారు. రాష్ట్ర అధికార పార్టీకి చెందిన నాయకుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా నగరానికి విచ్చేశారు. హెలికాప్టర్‌లో నగరానికి చేరుకున్న ఆయన విఆర్‌సి క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్‌లో దిగారు. అనంతరం నగరంలో ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో మాట్లాడుతూ ముస్లిములకు రిజర్వేషన్లు ఉండి తీరాల్సిందే అన్నారు. 4శాతం ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామన్న పార్టీతో టిడిపి నాయకులు జతకట్టి, మరోవైపు మైనార్టీల ఓట్ల కోసం డ్రామాలు ఆడుతున్నాడంటూ ఆరోపణలు చేశారు. మైనార్టీలకు 4శాతం రిజర్వేషన్ ఉండి తీరాల్సిందే మీ బిడ్డ చెబుతున్నాడు, దీనికోసం ఎంతైనా పోరాడతా సభలో ఆయన హామీ ఇచ్చారు. ఈ మాట టిడిపి నాయకుడు చంద్రబాబునాయుడు చెప్పగలడా అని ప్రశ్నించారు. వాస్తవానికి ఎన్‌డిఎ కూటమి నుంచి బయటకివచ్చి పోరాడగలడా అని ప్రశ్నించారు. అధికారం కోసం ఎందుకు ఈ దొంగ ప్రేమ అంటూ ఎద్దేవా చేశారు. కేంద్రం ప్రవేశపెట్టాలని చూస్తున్న ఎన్ఆర్‌సి, సిఎఎ మరే ఇతర అంశాలైనా సరే మైనార్టీలకు అండగా వైసిపి పనిచేస్తుందంటూ వాగ్దానాలు కురిపించారు. ఎన్నికల అనంతరం ప్రజలకు ఏ పార్టీ ఏమి చేస్తుందో.. ఏయే రకాలైన పన్నులు విధించి ఆర్థిక భారాలను మోపుతుందో, ఓటర్లు ఏ పార్టీకి అధికరం కట్టబెడతారో వేచిచూడాలి.

వీక్షణం